# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 3, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- II నంబరు --5

శక సంవత్సరము - 1931, ఫాల్గుణం - 12

**WEDNESDAY, THE 3rd MARCH, 2010**

**13 L.A. IV SESSION, VOL—II No. - 5**

**12 - Phalgun, 1931 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 11 వ రోజు)**

**బుధవారము, మార్చి 3, 2010**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)(అనుబంధము)
5. 344వ నియమము క్రింద సభ దృష్టికి తేబడిన అంశాలు(వాయిదావేయబడినవి)
6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)
7. 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ(కొనసాగింపు)
8. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)
9. 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ(కొనసాగింపు)

★★★

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Smt. A. Annapurna garu regarding the alleged financial problems being faced by women as the Government could not provide 25 paise interest to all the assured is disallowed.

Adjournment Motion given notice by Smt. Vanga Geetha Vishwanath garu and others regarding the non-issue of appointment orders to the candidates of DSC.2008 is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the re-constitution of Executive Council of all the Universities in the State is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding the nominal allocation made in the Budget for providing employment to the artisans and to save them from heavy burden of loans is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the demand of enhancement of Budget for 25 paise interest loans for women, to reduce the age limit for women in Abhaya Hastham scheme and issuing Gas connection is disallowed.

**(ఈ దశలో తెలుగుదేశం పార్టీ మహిళా సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి " పావలా వడ్డీ బకాయిలు చెల్లించండి" అని రాసి ఉన్న ప్లకార్డులు సభలో ప్రదర్శించారు)**

Let us go on to Question Hour. దయచేసి కూర్చోండి.....

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నూతన పారిశ్రామిక విధానం

ప్రశ్న నెం. **101(1437)**

శ్రీ రౌతు సూర్య ప్రకాశ రావు(రాజమండ్రి సిటీ) – గౌరవనీయులైన చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనున్న విషయం వాస్తవమేనా;

ఆ. చిన్న తరహా పరిశ్రమలను స్థాపించడంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఇ. లోపాలను సరిదిద్దుతూ కొత్త పారిశ్రామిక విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం యోచించచున్నదా?

**చిన్న తరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ,గ్రామ పరిశ్రమలు, ముద్రణ, స్టేషనరీ శాఖ మంత్రి(శ్రీమతి డి.కె. అరుణ):**

అ.	అవునండీ.

ఆ.	అవునండీ.

ఇ.	అవునండీ.

శ్రీ రౌతు సూర్య ప్రకాశ రావుః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు వారి సమాధానంలో అన్ని ప్రశ్నలకూ అవునండీ అని సమాధానం చెప్పడం జరిగింది. అవి పూర్తిగా వాస్తవాలు అయితే సంతోషించవచ్చు. ఒకసారి గతంలోకి చూసినట్లయితే 2005-2010 పారిశ్రామిక విధానంలో పరిశ్రమలకు ప్రోత్సాహమిస్తామని చెప్పడం జరిగింది. దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కనీసం 2010-2015 పారిశ్రామిక విధానంలో అయినా సరే దీనిని ఇవ్వమని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. దేశంలో ఆర్థిక సంక్షోభం ధాటికి కుదేలైన రంగాల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం ఒకటి. ఇది నిలబడడానికి నూతన పారిశ్రామిక విధానంలో కొన్ని రాయితీలు ప్రకటిస్తారా తెలియజేయాలని మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే దేశవ్యాప్తంగా ఆరు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నది ఈ రంగం. అలాగే ఉత్పత్తులలో 45 శాతం ఉత్పత్తులు కలిగి ఉన్నది. ఇంచుమించు దేశంలో 2008-09లో రూ. 30 లక్షల కోట్లు ఈ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల నుంచే ఉత్పత్తులు చేయడం జరిగింది.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Please resume your seats. Don't make it a habit of disturbing the House. This is not correct. You come in some other form. I will surely allow it.

శ్రీ రౌతు సూర్య ప్రకాశ రావుః మన రాష్ట్రంలో అయితే ఇంచుమించుగా రెండు లక్షల 30 వేల సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలున్నాయి. వీటి ద్వారా 22 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు పెద్దపెద్ద వాళ్లకన్నా దేశంలో ఉన్న నిరుద్యోగ యువతను పైకి తీసుకొచ్చినప్పుడే దేశం ముందుకు పోతుందన్న భావనతో ఎస్సీ, ఎస్టీ, చిన్న తరహా, మధ్య తరహా పారిశ్రామికవేత్తలకు ఏ విధమైన బ్యాంకు హామీ లేని పద్ధతిలో ఐదు కోట్ల రూపాయల రుణాన్ని పూచీకత్తు లేకుండా ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది. వారున్నప్పుడు దానిని రిజర్వ్ బ్యాంకు కూడా దానికి ఒప్పుకున్నది. ఆ స్కీము ఎంతవరకు వచ్చింది? బ్యాంకులతోమాట్లాడి ఎప్పటి లోగా దానికి సంబంధించి ఒకట్రస్టును ఏర్పాటు చేసి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఇస్తారో చెప్పాలని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా అడుగుతున్నాను. అలాగే ఇప్పుడున్న నూతన పారిశ్రామిక విధానంలో ఎంత మంది కొత్త వారికి అవకాశం కల్పిస్తారో తెలియజేయాలని కూడా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ఈ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల్లో 821 వస్తువుల్ని గతంలో ఉత్పత్తి చేయడం జరిగేది. సరియైన ప్రోత్సాహం లేకపోవడం వల్ల అది 31 శాతానికి తగ్గిపోయి 821 వస్తువుల సంఖ్య కూడా తగ్గిపోయింది. ఆ కారణంగా ఇవ్వాళ చాలా వస్తువుల ఉత్పత్తి లేక చిన్న తరహా పరిశ్రమలు కుంటుపడుతున్నాయి. మరల 821 వస్తువుల ఉత్పత్తిని చేపట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే యువతీ యువకులను ప్రోత్సహించడానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డిగారు రాజీవ్ యువశక్తి, రాజీవ్ అభ్యుదయ యోజన వంటి అనేక పథకాలు పెట్టి వారిని ఆర్థికపరంగా, పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేశారు. అటువంటి చిన్న పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం

మరల వారిని ప్రోత్సాహపరచడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఈచిన్న పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి పరిశ్రమ పెట్టిన నాటి నుంచి ఉత్పత్తి ప్రారంబించే వరకు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయి. ఇవ్వాళ భూమి కొనుగోలు కానివ్వండి, భవన నిర్మాణాలు కానివ్వండి, యంత్ర పరికరాల కొనుగోలు కానివ్వండి, వర్కింగ్ క్యాపిటల్ కానివ్వండి.... ఇందాక తమరితో చెప్పినట్లు ప్రధానంగా వర్కింగ్ క్యాపిటల్ విషయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు ఐదు కోట్ల రూపాయలను ఏ విధమైన హామీ లేకుండా ఇవ్వడానికి రిజర్వ్ బ్యాంకును ఒప్పించడం జరిగింది. ఆ స్కీమ్‌ను ఎప్పటిలోగా అమలు చేస్తారో గౌరవ మంత్రి గారు తెలియజేయాలని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ నల్లమిల్లి శేషా రెడ్డి(అనపర్తి): అధ్యక్షా, మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశం. దేశం అభివృద్ధి చెందుతున్న దశలో పారిశ్రామిక రంగం అనేది ప్రముఖ పాత్ర వహిస్తుంది. పారిశ్రామిక రంగంలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల రంగం ఉంటేనే ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుంది. రాజీవ్ ఉద్యోగశ్రీ లాంటి పథకాలు ప్రవేశపెట్టడం చాలా అభినందనీయం. కాని అవి ఆచరణయోగ్యంగా కనపడడం లేదు. ముఖ్యంగా 20 శాతం మాత్రమే గ్రౌండ్ అవుతున్నాయి. బ్యాంక్ లోన్స్ ఇచ్చినా, సబ్సిడీలిచ్చినా ఎందుకు గ్రౌండ్ కావడం లేదంటే వారికి సరియైన శిక్షణ ఇచ్చినప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది. అలా కాని పక్షంలో సబ్సిడీ మొత్తం దుర్వినియోగం అవుతుంది. అందువల్ల అవి గ్రౌండ్ కావడానికి వాళ్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాల్సిన అవసరమున్నదని నేను కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): సార్, ఈ చిన్న తరహా పరిశ్రమలకు గతంలో ఇన్‌సెంటివ్స్ వుండేవి. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా ఇన్‌సెంటివ్స్ ఇచ్చి అక్కడ పరిశ్రమలను పెట్టడానికి ప్రోత్సాహకాలు ప్రభుత్వపరంగా ఉండేవి. గత ఐదు సంవత్సరాల నుంచి ఇన్‌సెంటివ్స్ పేరుతో ఎంత డబ్బు రిలీజ్ చేశారు? ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఎంత మందికి ఉపాధి లభించింది? ఏరకమైన పరిశ్రమ ఎక్కడ పెట్టాలన్నది ప్రభుత్వమే నిర్ధారిస్తుందా? లేక **entrepreneur** కే అవకాశం ఇస్తారా? వెనుకబడిన ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు పెడితే ప్రభుత్వపరంగా ఇన్‌సెంటివ్స్ వస్తాయనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, పెద్ద తరహా వ్యక్తులు అక్కడ చొరబడి ఇన్‌సెంటివ్స్ క్రింద వచ్చే కొద్దిపాటి ఎమౌంటును తీసేసుకోవడం, పరిశ్రమలు పెట్టినట్లుగా చూపించడం, తర్వాత బోర్డులను మూడు రోజులకే తీసేసిన సందర్భాలు గతంలో చాలా వున్నాయి.

ఇప్పుడు కొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామంటున్నారు. ఇప్పటివరకు వున్న పారిశ్రామిక విధానమేమిటి? అందులో ఎటువంటి లోపాలను మీరు గుర్తించారు? కొత్త పారిశ్రామిక విధానం ఎప్పుడు తీసుకరాబోతున్నారు? రాజీవ్ యువశక్తికి సంబంధించిన ఎకనామిక్ సర్వే ఒకసారి చూస్తే, ప్రభుత్వమే అనేక సందర్భాలలో ఒప్పుకుంది. ఇది క్వశ్చన్ అవర్ గనుక నేను డీటెయిల్స్‌లోకి పోలేను. మీరు ఇస్తామన్న యూనిట్స్ ఎన్ని, ఎంత సబ్సిడీ ఇస్తామన్నారు? యాక్చువల్‌గా గ్రౌండ్ అయినవి చూస్తే ప్రభుత్వం యొక్క డొల్లతనం ఏమిటో బయటపడుతుంది. నిరుద్యోగులకు గానీ, పరిశ్రమలు పెట్టేవారికి గానీ వాళ్లకు ఇచ్చిన హామీలు ఏమీ నెరవేరలేదని ఇందులో స్పష్టంగా వుంది. అసలు ప్రభుత్వ విధానమేమిటని ప్రశ్నిస్తున్నాను.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, మొట్టమొదట గౌరవ సభ్యులు సూర్యప్రకాశ్‌రావు గారు మాట్లాడుతూ, కొత్త పారిశ్రామిక విధానం గురించి ముఖ్యమైన ప్రశ్న అడిగారు. 2005 లో రూపొందించిన పారిశ్రామిక విధానం యొక్క గడువు మార్చి, 2010 నాటికి పూర్తి అవుతోంది. ఆ సందర్భంగా కొత్త పారిశ్రామిక విధానం రూపొందిస్తున్నాం . ఆంధ్రప్రదేశ్ కొత్త పారిశ్రామిక విధానం రూపొందించడంలో – ప్రస్తుతం వున్న విధానాన్ని అధ్యయనం చేయడం, ప్రస్తుత పారిశ్రామిక పరిస్థితులను, వ్యత్యాసాలను విశ్లేషించుకోవడం, వివిధ అంశాలను పరిగణలోకి తీసుకుని వివిధ రంగాల మధ్య వున్న వ్యత్యాసాలను తగ్గించడానికి చర్యలను ప్రతిపాదించడం జరిగింది. MSME లకు 2010-2015 కొత్త పారిశ్రామిక విధానం రూపొందించడం జరుగుతోంది. దీనికి సంబంధించి ఆయా విధానాలను అధ్యయనం చేయడానికి, మంచి అనుభవాలను గుర్తించడానికి గుజరాతు, తమిళనాడు, మహారాష్ట్రల వంటి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు అధికారుల బృందాన్ని ప్రభుత్వం పంపించడం జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామికంగా కీలకమైన నిర్ణయాలు తీసుకునే వారితో, అదే విధంగా సిఐఐ, ఫ్యాప్సీ, ఫిక్కీ మరియు డిజియఫ్‌టి, నిర్దిష్ట రంగాల ప్రముఖులతో చర్చలు జరపడం జరుగుతోంది. విద్యుత్, నీరు, డ్రెయినేజీ, రోడ్లు, ఇంటర్‌నెట్ కనెక్షన్స్ తోబాటు టెలికమ్యూనికేషన్ సౌకర్యాల వంటి ప్రాథమిక సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామిక ఎస్టేట్‌ను ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా(Private participation) ప్రోత్సహిస్తూ, పారిశ్రామికవేత్తలు తమ యూనిట్లను త్వరగా ప్రారంభించడానికి, ప్రతిపాదిత పరిశ్రమలకు ఇటువంటి మౌలిక సదుపాయాలను అందుబాటులో పెట్టాలన్నదే ఈ విధానం యొక్క ప్రధాన లక్ష్యం . MSME లకు అందించే ప్రాథమిక రుణాలకు సంబంధించి రిబేట్స్ ఇస్తూ వడ్డీలను తగ్గించడం ద్వారా వారికి రాష్ట్ర ప్రభుత్వం పరపతి మద్దతును అందించడం జరుగుతోంది. APIDC, Technological Information forecasting and Assessment Council, CII, CSIR(Council for Scientific and Industrial Research ) , Central Food Technology Research Institute, స్థానిక ఛేంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో Technology Cell ను ఏర్పాటు చేసి అవసరమైన సాంకేతిక పరిజ్ఞాన వనరులను గుర్తించడానికి, దాన్ని బదలాయించడానికి , సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోడానికి MSME లకు సహాయపడడం జరుగుతోంది. MSME పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడానికి ఒక కొత్త మార్కెటింగ్ విధానం రూపొందించడం జరుగుతోంది. ఇంతకు ముందు నేను, మేజర్ ఇండస్ట్రీస్ మినిష్టర్‌గారు ఇద్దరమూ కూడా కొత్త పారిశ్రామిక విధానంలో వాటిని ఏవిధంగా సరిజేయాలనే విషయాన్ని చర్చించడం జరిగింది. MSME లు అభ్యున్నతి సాధించడానికి వారికి ఒక ప్రత్యేక రాయితీల ప్యాకేజీని రూపొందించడం జరిగింది. 2005-10 లో MSME పారిశ్రామికవేత్తలకు వివిధ రాయితీలను కల్పించిన పరిస్థితులున్నాయి. తొందరలోనే అంటే వచ్చే నెల చివరి నాటికి ఈ పాలసీని రూపొందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గత పాలసీ వల్ల ఎక్కువ మందికి లబ్ధి చేకూరలేదనే విషయాన్ని గౌరవ సభ్యులు సూర్యప్రకాశ్‌రావుగారు చెప్పడం జరిగింది. గతంలో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున employment generation create చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. దివంగత రాజశేఖర్ రెడ్డిగారు తీసుకొచ్చిన 2005-10 పారిశ్రామిక విధానం వల్ల పెద్ద ఎత్తున లబ్ధి పొందిన చిన్న పరిశ్రమలున్నాయి. కానీ అనుకున్న స్థాయిలో జరగలేదు, గత సంవత్సరం కొంత తగ్గింది, రెసిషన్ మూలంగా కొంత ఇబ్బందులు కలిగిన మాట నిజమే.

ఇంతవరకు ఏమి ఇన్‌సెంటివ్స్ ఇచ్చారని గౌరవ సభ్యులు అడిగారు. ఇంతవరకు రూ. 2204.56 కోట్ల ఇన్‌సెంటివ్స్‌ను 2074 యూనిట్లకు ఇవ్వడం జరిగింది. 1185 యూనిట్లకు దాదాపుగా రూ. 120కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. రూ. 68.29 కోట్ల పవర్ ఇన్‌సెంటివ్స్‌ను 1757 యూనిట్లకు ఇవ్వడం జరిగింది. 1177 యూనిట్లకు రూ. 40.98 కోట్లను రిలీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా యస్సీ, యస్టీలకు సంబంధించి క్రెడిట్ గ్యారంటీ గురించి సభ్యులు అడిగారు. అందుకు ఆర్‌బిఐ అంగీకరించింది. ఈ విషయంపై దివంగత రాజశేఖర్ రెడ్డిగారు ఆర్‌బిఐకి రాస్తే, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలియజేయడం జరిగింది. యస్సీ, యస్టీ క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్‌కు రూ. 250 కోట్లను నోడల్ ఏజన్సీ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఇవ్వాలని కోరడం జరిగింది. ఆ ఫైల్ త్వరలోనే అప్రూవ్ అవుతుందని తెలియజేస్తున్నాను. అదే గాకుండా ఏప్రిల్ ఫస్ట్ నుంచి ఎపియస్‌యఫ్‌సి నుంచి కోటి రూపాయల వరకు లోన్ ఇప్పించే కార్యక్రమాన్ని చేపడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. SIDBI already కోటి రూపాయలను టెర్మ్‌లోన్స్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ ద్వారా ఇవ్వడం జరుగుతోంది. ఎపియస్‌యఫ్‌సి కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. ఏప్రిల్ నుంచి కోటి రూపాయలు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా ఇప్పించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

రాజీవ్ యువశక్తి ప్రోగ్రాము క్రింద ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలకు సంబంధించిన లోన్స్ గురించి అడిగారు. రాజీవ్ యువశక్తి ప్రోగ్రాము గానీ, పియంఆర్‌పై గానీ, కెవిఐపి లకు పియంఇజిపి నుంచి పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వడం జరుగుతోంది. జిల్లా స్థాయిలో ఇంటర్వ్యూలు కండక్ట్ చేసి, లబ్ధిదారులను ఎంపిక చేసి బ్యాంకుల ద్వారా వారికి లోన్లు ఇప్పించే కార్యక్రమం ఆల్‌రెడీ ఈ సంవత్సరానికి మొదలైంది. బ్యాంకర్స్ ఇబ్బందులు పెడుతున్న చోటికి అధికారులను పంపించి బ్యాంకర్స్‌ను ఒప్పించి లోన్లు ఇప్పించే కార్యక్రమం జరుగుతోంది. ట్రెయినింగ్ గురించి అడిగారు. ఏ యూనిట్ పెట్టుకుంటామంటే ఆ యూనిట్‌కు సంబంధించిన ట్రెయినింగ్ లబ్ధిదారులకు ఇప్పించడం జరుగుతోంది. 2004-05 నుంచి 2008-09 వరకు 14261 యూనిట్లు వచ్చాయి. వీటిలో 246534 మందికి ఉపాధి కల్పించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఈ మధ్య చాలా కీన్‌గా చూస్తున్నారు. కొత్తగా రూపొందించే పాలసీ పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే విధంగా Micro, Small, Medium Enterprises కు లబ్ధి కలిగేలా ఉండాలని ముఖ్యమంత్రిగారు చాలా keen గా వున్నారు. త్వరలోనే మంచి పాలసీని రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, నేను అడిగిన ఏ ప్రశ్నకు కూడా సమాధానం రాలేదు.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మూడు ప్రశ్నలకు కూడా.... అవునండీ, అవునండీ, అవునండీ అని సమాధానం చెప్పారు. లోపాలను సరిదిద్దుతూ కొత్త పారిశ్రామిక విధానాన్ని అమలుచేయడానికి ప్రభుత్వం యోచించుచున్నదా అంటే అవునండీ అన్నారు. అసలు ఆ లోపాలేమిటో చెప్పనే లేదు. మీద్వారా రెండు విషయాలను మంత్రిగారిని అడుగుతున్నాను. చిన్న, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు ఎక్కడా కూడా సహకరించడం లేదు, ఈ విషయం మీదృష్టికి వచ్చిందా? మంత్రిగారు కొన్ని అంశాలు చాలా వివరంగానే చెప్పారు. కానీ ఎక్కడా కూడా మహిళల గురించి చెప్పలేదు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సంబంధించిన విధానంలో మహిళలను ప్రోత్సహించే విధానం వుందా? ఇంతవరకు ఎంతమంది మహిళలను ప్రోత్సహించి, వారికి ఏమేరకు ఇన్‌సెంటివ్స్ ఇవ్వడం జరిగింది? రెండు లక్షల మందికి పైబడి ఉపాధి అవకాశాలు దీని ద్వారా వచ్చాయని చెప్పారు, అందులో ఎంతమంది

మహిళలున్నారు?     ఫలితాల మీద ఏదైనా పర్యవేక్షణ జరుగుతోందా?     చాలా వరకు సబ్సిడీలతోటే సరిబుచ్చుతున్నారే తప్ప 90 శాతం బ్యాంకర్స్ లోన్లు ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు. అక్కడ వున్న పరిస్థితి ఇది. అప్లికేషన్స్ తీసుకుంటున్నారు, ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తే చూద్దాంలే అనే పరిస్థితే గానీ ప్రోత్సహించే పరిస్థితే లేదు. మార్కెటింగ్ విధానం బాగోలేకపోవడం వల్ల కూడా చాలా పరిశ్రమలు వెనుకబడి వున్నాయి. దయచేసి ఈ విషయాల మీద మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ఉ 9.20

శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి) : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాష్ట్రంలో ఎంత మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది? ఎన్ని కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చే లక్ష్యంతో నూతన పారిశ్రామిక విధానంను రూపొందిస్తున్నారు? ఖాయిలా పడిన పరిశ్రమలకు ప్రతి సంవత్సరమూ 20 కోట్ల రూపాయలు ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు జీవో నెం.203 తీసుకునచ్చారు. ఆ జీవోను 2005లో ప్రకటించారు, 203 జీవో తీశారు. ఇప్పటి వరకూ ఖాయిలా పడిన పరిశ్రమలను తెరిపించే దాని కోసం ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరమూ రిలీజ్ చేశారా, లేదా? చేయకపోతే కారణాలు ఏమిటి? చిన్న తరహా పరిశ్రమలకు పావలా వడ్డీ క్రింద రుణాలు ఇస్తామని చెప్పారు. ఎంత మందికి ఇచ్చారు? ఇప్పటివరకూ అమలు జరుగుతున్న విధానం ఏమిటి? యస్సీ, యస్టీలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తున్న ప్రభుత్వ లక్ష్యం మంచిదే, కానీ ఆచరణలో అమలు కావడం లేదు. ఇప్పటి వరకూ జిల్లాలో వాళ్లను ప్రోత్సహించే దాని కోసం జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. వాళ్లు మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించారా, లేదా? బ్యాంకర్స్ ముందుకు రావడం లేదు, వైఫల్యం చెందుతున్నాము. యస్సీ, యస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేదానికి మీరు ఇచ్చే శిక్షణ ఏమిటి? దానికి ప్రభుత్వం తీసుకున్న కారణం ఏమిటి? ప్రభుత్వ విధానాల వల్ల ఎన్ని చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి? ఎంతమంది ఉపాధి కోల్పోయారు? వాటిని తెరిపించే దాని కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెప్పవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, చిన్నతరహా పరిశ్రమల విషయంలో ప్రభుత్వం చాలా చిన్న చూపు చూడడం జరుగుతుంది. ఎందుకంటే వాళ్లకు సరిగా ఇన్సెంటివ్స్ ఇవ్వడం లేదు. పెద్ద పరిశ్రమలకు ఇచ్చిన రాయితీలు చిన్న పరిశ్రమలకు అందడం లేదు. వెనుకబడిన ప్రాంతాలలో ఈ చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించి, వాళ్లకు అవసరం వున్నటువంటి సహకారం, ఇన్సెంటివ్స్ ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఈరోజు నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుందనేది మీకు కూడా తెలుసు. ప్రభుత్వపరంగా కూడా ఉద్యోగ అవకాశాలు లేవు. ఇటువంటి పరిస్థితులలో వెనుకబడిన తెలంగాణా జిల్లాలలో కానీ, ఇతర ప్రాంతాలలో కానీ ఈ చిన్నతరహా పరిశ్రమలను మరింతగా ప్రోత్సహించి వాళ్లకు రావలసినటువంటి రాయితీలు అదనంగా ఇచ్చినట్లయితే చాలా మంది నిరుద్యోగులకు ఆ రకంగా మీరు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వాళ్లవుతారు. ఈ నూతన చిన్నతరహా పరిశ్రమలు మీరు ఏ రకంగా చేపట్టాలని అనుకుంటున్నారో దానిలో మీయొక్క ఆ కార్యక్రమం వుందా, లేదా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఈ రోజు కొత్తగా సెజ్‌ల పేరు మీద అనేకమైనటువంటి కొత్త పరిశ్రమలను ఓపెన్ చేస్తున్నాము. కానీ హైదరాబాదు చుట్టుప్రక్కల వున్న ఉప్పల్ గానీ, కుషాయిగూడ గానీ, బాలానగర్ గానీ, జీడిమెట్ల గానీ, కాటేదాన్ గానీ, పటాన్‌చెరువు, చెర్లపల్లి లాంటి ప్రాంతాలలో అనేకమైన

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లలో ఎన్ని వందల పరిశ్రమలు మూతపడ్డాయి? కారణం ఏమిటి? ప్రభుత్వం ఆలోచన చేసిందా? ఈరోజు మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం, సరైనటువంటి విద్యుత్, ఆ ఇండస్ట్రీస్‌కు కావలసినటువంటి విద్యుత్ అందించక పోవడం, బ్యాంకింగ్ సౌకర్యాలు సరిగా లేకపోవడం వల్ల అనేక రకాలుగా ఈ రోజున ఖాయిలా పడుతున్నాయి. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది. ఏవైతే ఖాయిలా పడిన ఇండస్ట్రీలు వున్నాయో, వాటినన్నింటినీ కూడా మేము తెరిపిస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి ఎన్ని ఖాయిలా పడిన ఇండస్ట్రీస్‌కు మీరు ప్యాకేజీ ఇచ్చి వాటిని ఓపెన్ చేశారు? ఈ రోజు నేను చెప్పినటువంటి, ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నటువంటి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లలో ఎన్ని పరిశ్రమలు మూతపడ్డాయి? ఆ పరిశ్రమలు తెరిపించే దాని కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అదే విధంగా రాజీవ్ యువశక్తి గురించి చెప్పారు. మంత్రిగారిని అడుగుతున్నాను. ఈరోజున హైదరాబాదు ప్రాంతములో వందల సంఖ్యలో కూడా 200,100ల్లో కూడా రాజీవ్ యువశక్తి క్రింద యూనిట్స్ గ్రౌండ్ కావడం లేదు. కాబట్టి జిల్లాల వారీగా ఎంత మందికి మీరు రాజీవ్ యువశక్తి క్రింద లోన్‌లు ఇచ్చి ఉపాధి కల్పించారో చెప్పవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MRS. CHRISTINE LAZARES(NOMINATED): Speaker Sir, our Hon'ble Minister has given a very positive and exhaustive answer. But, I just want to ask through you - what is the amount earmarked towards SSI for Minorities. You are well aware that the Sachar Committee has given a wonderful recommendation. I would like to know what is the allocation made for Minorities.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, వంగా గీత గారు బ్యాంకర్స్ సహకారం అందించడం లేదని చెప్పారు. వుమెన్‌కి ఏవిధమైనటువంటి ఇన్‌సెంటివ్స్ వున్నాయని అడిగారు. వుమెన్‌కి కూడా ప్రోత్సాహకమైనటువంటి ఇన్‌సెంటివ్స్‌ను ఇవ్వడం జరిగింది. యస్‌సి, యస్‌టిలకు అయితే 40 శాతం వరకూ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. జనరల్ వాళ్లకు 20 శాతం ఇవ్వడం జరుగుతుంది వుమెన్‌కి. బ్యాంకర్స్ దీనికి కన్‌సెంట్ అయితే ఇవ్వవలసినటువంటి అవసరం వుంది. ఎక్కడైనా బ్యాంకర్స్ ఇబ్బంది పెడితే ఇండస్ట్రీస్ తరపున మేము సహకారం అందిస్తామని తెలియజేస్తున్నాము. సిక్ ఇండస్ట్రీస్ గురించి వీరయ్య గారు అడిగారు. సిక్ ఇండస్ట్రీస్ గురించి సపరేట్ క్వొశ్చన్ ఫార్మ్‌లో వస్తే బాగుంటుంది. యాక్చువల్‌గా 203 జీవోలో కొన్ని లోపాల వల్ల అందరికీ పెద్దయెత్తున సిక్ ఇండస్ట్రీస్ రివైవల్ చేయలేకపోతున్నాము అనే ఉద్దేశ్యంతో దానిలో కొన్ని మార్పులు తేవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా రంగారెడ్డి గారు బ్యాక్‌వర్డ్ ఏరియాల గురించి అడిగారు. ఈ కొత్త పాలసీలో బ్యాక్‌వర్డ్ ఏరియాలకు స్పెషల్‌గా అంటే ముఖ్యంగా యంయస్‌యంఇ సెక్టారులో ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పాలసీలో బ్యాక్‌వర్డ్ ఏరియాలకు ఒక మంచి పాలసీని, బ్యాక్‌వర్డ్ ఏరియాలకు ఉపయోగపడే విధంగా చేర్చాలని కూడా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఆ దిశగా బ్యాక్‌వర్డ్ ఏరియాలకు ఏ విధమైనటువంటి చిన్న పరిశ్రమలు రావడానికి ప్రోత్సాహం అందించే విషయంలో తప్పకుండా దాని మీద దృష్టి పెట్టామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. కిషన్ రెడ్డి గారు రాజీవ్ యువశక్తి గురించి అడిగారు. రాజీవ్ యువశక్తి మా ఇండస్ట్రీస్ క్రింద రాదు. క్లోజ్‌డ్ యూనిట్స్ క్రింద సపరేట్‌గా, ప్రత్యేకమైనటువంటి ప్రశ్న ద్వారా వస్తే బాగుంటుందని చెప్పి కోరుతున్నాను. లాజరస్ గారు మైనారిటీల గురించి అడిగారు. తప్పకుండా మైనారిటీలు చిన్న పరిశ్రమలు స్థాపించడానికి మాయొక్క సంపూర్ణ ప్రోత్సాహం ఇస్తామని తెలియజేస్తున్నాము.

## ఆర్.టి.పి.ఎస్.కు అదనపు నీరు

ప్రశ్న నెం.102(1413)

సర్వశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి(కొడంగల్), ఎం. లింగా రెడ్డి(ప్రొద్దుటూరు), పయ్యావుల కేశవ్(ఉరవ కొండ), ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(పొన్నూరు), దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం) - గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం, మెస్సర్స్ బ్రహ్మణి స్టీలు కంపెనీకి నీటి ఆధారం ఏమిటి;

(ఆ) మెస్సర్స్ రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం, దాని విస్తరణకు అదనంగా అవసరమయిన నీటిని కేటాయించాలనే అభ్యర్థనను ప్రభుత్వం తిరస్కరించిన విషయం వాస్తవమేనా?

(ఇ) శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్యాలెన్సింగు రిజర్వాయరు నుండి మెస్సర్సు రాయలసీమ థర్మల్ ప్రాజెక్టు విస్తరణ కార్యక్రమం కోసం నీటి సరఫరాకు పైపు లైన్లను వేయడానికి అంచనా వ్యయం ఎంత?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

(అ) మైలవరం రిజర్వాయరు నుండి రాయలసీమ థర్మల్ పవర్ స్టేషనుకు 1.30 టియంసి నీటిని, శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి బ్యాలెన్సింగు రిజర్వాయరు నుండి 2 టిఎంసి నీటిని ప్రభుత్వం కేటాయించింది. గండికోట రిజర్వాయరు నుండి మెస్సర్స్ బ్రహ్మణి స్టీల్సుకు 2 టిఎంసి నీటిని కేటాయించడమయింది. బ్రహ్మణి స్టీల్సు వినియోగం కోసం కేటాయించిన ఈ నీటిని మైలవరం రిజర్వాయరులో నిల్వ చేయడమవుతుంది.

(ఆ) లేదండీ.

(ఇ) రూ.165.00 కోట్ల అంచనా వ్యయంతో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర బ్యాలెన్సింగు రిజర్వాయరు నుండి రాయలసీమ థర్మల్ పవర్ అధికారులు పైప్ లైన్‌ను వేస్తున్నారు.

శ్రీ ఎనుముల రేవంత రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' సమాధానంలో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ఫేజ్-1, ఫేజ్-2 కు కలిపి 1.30 టియంసిల నీళ్లు ఇస్తున్నామని చెప్పారు. బ్రహ్మసాగర్ నుండి రెండు టియంసిల నీళ్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నేను మంత్రిగారిని అడిగేది ఒక్కటే. మైలవరం నుండి ఆల్‌రెడీ పైపులైన్ వేసి వుండి అన్ని రకాలుగా రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు నీళ్లు వెళుతున్న సందర్భంలో 2 టియంసిల నీళ్లు బ్రహ్మసాగర్ నుండి అంటే దాదాపుగా 68 కిలో మీటర్ల నుండి అదనంగా పైపులైను వేసి ఏపిజెన్‌కో మీద 165 కోట్ల రూపాయల అదనపు భారం ఎందుకు వెయ్యవలసి వచ్చిందో ఒకసారి చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా అక్కడి నుండి నీళ్లు ఇచ్చి వుంటే 1000 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తి ఈపాటికి జరిగి వుండేది. ఈ పైపులైను వెయ్యకపోవడం వల్ల, ఇప్పటికీ పనులు సాగుతూ వుండడం వల్ల 1000 మెగావాట్స్ విద్యుత్ ఫేజ్-3, ఫేజ్-4 రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి చేయవలసిన పరిస్థితి వచ్చింది. అదే విధంగా 9.5.2009 నాడు అంటే దీనికి సంబంధించిన రాయలసీమ పవర్ ప్రాజెక్టుకు నీళ్లు లేవని చెప్పి 2.5.2009న బ్రహ్మసాగర్ నుండి కేటాయించిన మాట వాస్తవమా? 9.5.2009 నాడు వారం రోజుల వ్యవధిలోనే బ్రహ్మణి స్టీల్సుకు సంబంధించిన నీళ్లు గండికోట

నుండి తీసి మైలవరం రిజర్వాయరు నుండి నీళ్లు తీసుకోవచ్చు. దానిలో స్టోరేజీ వాటర్ ట్యాంకు కట్టుకోవచ్చని పర్మిషన్ ఇచ్చిన మాట వాస్తవమా? దీని వల్ల ఏపిజెన్‌కోకు 165 కోట్ల రూపాయల అదనపు భారం పడిందని మంత్రిగారే చెబుతున్నారు. మేము అడిగేది ఒక్కటే. కృష్ణా బేసిన్ మీద 25 లక్షల క్యూసెక్కుల వరదలు వచ్చాయని ప్రభుత్వం చెబుతూ వున్నప్పుడు వెలిగోడు రిజర్వాయరు నుండి ఈ బ్రహ్మసాగర్‌కు ఈ సంవత్సరం ఎన్ని నీళ్లు వదిలారో చెప్పవలసిందిగా అడుగుతున్నాము. గండికోట మైలవరం రిజర్వాయరులో నీళ్లు నికర జలాలా, వరద జలాలా? అదే విధంగా బ్రహ్మసాగర్ జలాలు నికర జలాలా, వరద జలాలా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ ఎం .లింగారెడ్డిః అధ్యక్షా, బ్రహ్మసాగర్ నుండి రెండు టిఎమ్‌సిల నీటిని ఆర్‌టిపిపికి కేటాయించినట్లు మంత్రిగారు చెప్పారు. ఈ రెండు టిఎమ్‌సిల నీటిలో ఒక టిఎమ్‌సి నీటిని నేరుగా బ్రహ్మసాగర్ నుండి తీసుకోవాలి. మరో టిఎమ్‌సి నీటిని ఫ్లడ్ సీజన్‌లో వచ్చే నీటిని ఒక స్టోరేజ్ ట్యాంక్ కట్టి దానిలో నిల్వ చేసుకొని మరొక టిఎమ్‌సిని వాడుకోవాలి. పైప్‌లైన్ వేయడానికి రూ.170 కోట్లు అయితే రిజర్వాయర్ నిర్మాణం చేయడానికి రూ.400కోట్లు పైన అవుతుంది. మొత్తం ఆర్‌టిపిపి 1050 యూనిట్సు కాస్ట్ రూ.4200కోట్లు అయితే అక్కడ నీటిని తీసుకోవడానికి రూ.670కోట్లు ఖర్చు పెడుతున్నారు. మొదట జి.ఒ. నెం.162 ఇచ్చారు. గండికోట నుండి బ్రహ్మణీ స్టీల్స్‌కు రెండు టిఎమ్‌సి నీటిని కేటాయించి ఆ జీఓని మార్చి మరల జిఒ.నెం .84 ఇచ్చారు. అక్కడ మైలవరం నుండి బ్రహ్మణీ స్టీల్స్‌కు ఇవ్వడం జరిగింది. ఆ బ్రహ్మణీకి సంబంధించి గండికోట నీళ్లు మైలవరానికి వస్తే మాత్రమే అక్కడ మైలవరం నుండి రిలీజ్ చేయాలని ఒక నిబంధన ఉంది. మరొక నిబంధన ఫోర్‌షోర్‌లో నుండి మాత్రమే నీటిని తీసుకోవడానికి ఉంటే ఆ నిబంధనను ఉల్లంఘించి మొత్తం మైలవరం డ్యామ్ మధ్యలో 1.6 కి.మీ. రోడ్డు నిర్మాణం చేసి పైప్‌లైన్ వేసి మొత్తం అక్కడ వచ్చే ఫ్లోకు అడ్డు పడిన విషయం వాస్తవమా కాదా? ఆ విషయంలో ఇ.ఇ.ని, డి.ఇ.ని తప్పు చేశారని నిబంధనలు ఉల్లంఘించారని చర్య తీసుకోవాలని చెప్పారు. వాళ్లను సస్పెండ్ చేసిన విషయం వాస్తవమా కాదా? వారిని సస్పెండ్ చేసినప్పుడు బ్రహ్మణి వారిపై ఏమి కేసులు పెట్టారు, ఏమి చర్యలు తీసుకున్నారు? మైలవరానికి సంబంధించి 75వేల ఎకరాలకు నీళ్లు తక్కువ కావా? బ్రహ్మసాగర్‌కు సంబంధించి లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు రావా? బ్రహ్మణి వాళ్లకు గండికోట నుండి వారి ప్రాజెక్టు వరకు రూ.150 కోట్లు ఖర్చు అవుతుంది. కాబట్టి దానిని ఆదా చేయడానికి ఆర్‌టిపిపికి రూ.570 కోట్లు ఖర్చు అయ్యేట్టు చేసిన విషయం వాస్తవమా, కాదా? 2.25లక్షల మంది రైతుల పొట్ట కొట్టిన విషయం వాస్తవమా, కాదా?

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః సభలో మంత్రులు చాలా బాధ్యతాయుతంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. జి.ఒ.లో ఒకటి ఇచ్చారు. మంత్రిగారు సమాధానంలో ఒకటి చెప్పారు. రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం, మెస్సర్స్ బ్రహ్మణి స్టీలు కంపెనీకి నీటి ఆధారం ఏమిటి అని అడిగితే గండికోట రిజర్వాయర్ నుండి మెస్సర్స్ బ్రహ్మణి స్టీల్సుకు రెండు టిఎమ్‌సి నీటిని కేటాయించడమైంది, ఈ నీటిని మైలవరం రిజర్వాయర్‌లో నిల్వ చేయడం అవుతుందని సమాధానం చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన జిఒ. నెం .84,

తే.9.5.2008లో ఏమి చెప్పారంటే బ్రహ్మణి స్టీల్స్ కోసం రెండు టిఎంసిల గండికోట రిజర్వాయర్ నీటిని ఏదైతే ఇచ్చామో దానిని మైలవరం రిజర్వాయర్ నుండి తీసుకోవడానికి అనుమతి ఇస్తూ ఆ జిఓ జారీ చేస్తారు. ఇదెక్కడి ప్రభుత్వం అధ్యక్షా? మంత్రులెంత బాధ్యతారాహిత్యంగా ఉన్నా, వాస్తవాలను కప్పి పుచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. సభకు వచ్చినప్పుడు ప్రభుత్వం యొక్క ఆదేశాలు ఒకటిఇస్తూ, సభలో ఒకటి చెబితే ఎలా? ఆ విధంగా మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆర్‌టిపిపి పైప్‌లైన్‌కు థర్మల్ విధ్యుత్ కేంద్రం ఉందో దానికి ఆల్‌రెడీ మైలవరం రిజర్వాయర్ నుండి పైప్‌లైన్ ఉన్నప్పుడు మరల బ్రహ్మంగారి రిజర్వాయర్ నుండి ఇవ్వవలసిన అవసరమేమిటి? అక్కడ రెండు టిఎంసిల నీరు అవైలబుల్‌గా ఉన్నప్పుడు ఆర్‌టిపిపికి ఇవ్వకుండా బ్రహ్మణి స్టీల్‌కు ఇవ్వవలసిన అవసరం ఏమిటి? దీనివల్ల రూ.165 కోట్లు భారం ఎపిజెన్‌కో మీద పడుతుందని అంటున్నారు. దానికి ఎవరు బాధ్యత వహిస్తారు?ప్రభుత్వ బాధ్యత కాదా? ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఎవరైతే ఉన్నారో వారికి సంబంధించిన కంపెనీ కాబట్టి వారిపై ఒక్క రూపాయి భారం పడకుండా ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వానికి, రైతులకు భంగం వాటిల్లే విధంగా చేయడం జరిగింది. దీనిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎం .లింగారెడ్డి ః అధ్యక్షా, రూ. 160 కోట్లు కాదు ....

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ సిట్‌డౌన్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః గౌరవ శాసనసభ్యులు రేవంత్‌రెడ్డిగారు, లింగారెడ్డిగారు, నరేంద్రకుమార్‌గారు దీనిపై అనుబంధ ప్రశ్నలు వేశారు. రేవంత్‌రెడ్డిగారు చాలా స్పీడ్‌గా ప్రశ్నలు అడిగారు. నేను వ్రాసుకునే లోపల స్పీడ్‌గా చెప్పారు. కానిఇంకొంచెం మెల్లగా మాట్లాడితే చాలా డీటెయిల్డ్‌గా చెప్పే వాడిని. నేను అర్థం చేసుకున్నంత వరకు సమాధానం చెబుతాను. మైలవరం రిజర్వాయర్ నుండి ఇప్పటికే రెండు పైప్‌లైన్స్ ఉన్నాయి. మీరు పోతులూరి వీరబ్రహేంద్రస్వామి నుండి ఎందుకు ఇస్తున్నారని అన్నారు.

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం )

మధ్యలో వారికెందుకు సర్? .

మిస్టర్ స్పీకర్ః మీరు కూల్‌గా సమాధానం చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నేను చాలా కూల్‌గా ఉన్నాను. నవ్వుతూ, నవ్విస్తూ ఫాస్ట్‌గా అడిగారని చెప్పడం ఆవేశం ఉన్నట్టా? అది స్పోర్టివ్‌గా తీసుకోవాలి. I am prepared for any Debate, any Answer for any length of time. There is no problem. ఈ విషయంలో మైలవరానికి టిబిపి హెచ్‌ఎల్‌సి సిస్టమ్ ద్వారా 4 టిఎంసిల నీరు అలాట్ చేయబడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. 4 టిఎంసిలను అక్కడికి ప్రోరేటా చొప్పున ఇంకా తక్కువ ఉంటుంది. గత 1985 నుండి 2008-09 వరకు మైలవరానికి టోటల్ రిలీజెస్ ఆఫ్ వాటర్ సగటున రెండు టిఎంసిల నుండి మూడు టిఎంసిల కంటే ఎక్కువ రాలేదు. ముఖ్యంగా ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలి. ఆర్‌టిపిపికి ఫేజ్-1 మరియు ఫేజ్-2కి గతంలో నిర్దేశించిన మేరకు నీళ్లు సరఫరా

చేయాలి. Water releases from Mylavaram never exceeded average more than TMC. కొన్ని సంవత్సరాలకు చెబుతాను. 1985-86 - .685; 1986-87 - 2.301. For Example 1990-91 - Only .4; 1991-92 - .806; 1992-93 - 1.9, 1993-94 - 0.428; 1994-95 - .478. ఈ రకంగా .4, .5తోనే ఉంది. 1999 –2000 - 1,424I 2001-02 - 2.992. ఈ రకంగా చాలా తక్కువ పరిమాణంలో నీటి లభ్యత ఉన్న లోపల ఆర్‌టిపిపికి అదనపు అవసరాలకుగాను కొంత రిలయబిలిటీ ఎక్కువగా ఉన్న ప్రాంతం నుండి నీళ్లు ఇచ్చే అవకాశం చూడాలనే ఉద్దేశ్యముతో గండికోటకు గాని క్రిందకు మైలవరానికి కాని, అది పూర్తి కాని నేపథ్యంలో ఇచ్చిన విషయంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఉ.9.40

2006 డిసెంబర్ 26వ తేదీన ఏపి జెన్‌కో ఆర్‌టీపిపికి పర్మనెంట్ అలకేషన్ వాటర్ కావాలని అడిగింది. దానికి in the review meeting already held earlier on 21.3.2007 ఇన్ ప్రిన్సిపుల్‌గా ఏపి జెన్‌కోకు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌నుంచి రెండు టీఎంసీల నీరు విడుదల చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించారు. తరువాత ఏప్రిల్ 2008లో పూర్తి స్థాయి సమీక్ష తరువాత సీఈ, కడప ఒక నివేదిక ప్రభుత్వానికి ఇచ్చారు. అందులో రెండు టీఎంసీల నీరు ఇవ్వడానికి రెండు నిబంధనలతో ఇచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అందులో A.P. Genco has to contemplate to create a separate reservoir at least 1 T.M.C. for building up of flood flows from reservoir. ఈ రకంగా 2008లో వారికి ఇస్తే, then they started building up the pipeline to carry the water as of today it will be completed by March this year తరువాత బ్రహ్మణి స్టీల్స్‌కు...........

(అంతరాయం)

శ్రీ ఎం .లింగారెడ్డి : అక్కడ నుంచి మరో టీఎంసీ నిల్వ చేసుకోవడానికి ఎంత ఖర్చు అవుతుందో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : మీరు అరిస్తే మైకులో రాదు. మీరు కూర్చోండి. వారు మాట్లాడిన తరువాత మీకు మైక్ ఇస్తాను. అరిస్తే ప్రయోజనం ఏముంది?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, బ్రహ్మణి స్టీల్స్‌కు 10.7.2007న రెండు టీఎంసీలు కావాలని అడిగిన నేపథ్యంలో వారికి 761 జీవో ప్రకారం 4.10.2007లో 0.409 టీఎంసీల నీటిని నిర్మాణ అవసరాలకు ఇచ్చే విధంగా నిర్ణయించడం జరిగింది. రెండు టీఎంసీల నీటిని బ్యాక్ వాటర్ ఆఫ్ మైలవరం నుంచి కావాలని ఆ కంపెనీ కోరితే దానికి సమ్మతించక with conditions we have given on 9.5.2008 G.O.No. 84. drawal of water from Mylavaram Reservoir and also for release of 2 TMC of water allocated to Brahmini Steels from Gandikota Reservoir to Mylavaram Reservoir to enable the industries to draw the water from Mylavaram. The conditions is that “no

water shall be drawn from the storage of Mylavaram reservoir without the corresponding release of water from Gandikota Reservoir". ఆ విధంగా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని అనుమానాలకు సమాధానాలు ఇచ్చినట్లుగా నేను భావిస్తున్నాను. ఇంకా వివరాలు ఏమైనా అడిగితే తప్పనిసరిగా తెలియజేస్తాను. ఆ తరువాత ఆ నీరు నికర జలాలా, వరద జలాలా అని మిత్రులు అడిగారు. మైలవరం నుంచి ఇచ్చే జలాలు తుంగభద్ర హెచ్ఎల్‌బీసీ సిస్టం నుంచి వచ్చే నికర జలాలలో భాగంగా మొదటి దశకు ఇస్తున్నది వాస్తవం. రెండో దశకు ఇచ్చే జలాలు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి తీసుకొనే జలాలు తెలుగు గంగకు ఇచ్చే నీటిలో భాగంగా ఇచ్చే అవకాశముంది. అందులో 15 టీఎంసీల నీటిని మద్రాసు నగరానికి కేటాయించిన నీటిలో ఇప్పటివరకు ఆరేడు టీఎంసీలు మాత్రమే ఇస్తున్నాం. అవి నికర జలాలు గాను, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌నుంచి 17 టీఎంసీల కెపాసిటీతో నిర్మించిన జలాశయం కాబట్టి ఇది రెండు రకాలుగా ఉపయోగపడుతుంది. Reliability for power production will be much higher అనే ఉద్దేశంతో ఈ నీటిని ఇవ్వడం జరిగిందని గుర్తు చేస్తున్నాను. బ్రహ్మణి స్టీల్స్‌కు తక్కువ ఖర్చుతో అయ్యే పని, ఆర్‌టీపీపీకి ఎక్కువ ఖర్చు అయ్యే పనా అనే వాదనలో పస లేదు. రెండో పాయింట్, గండికోటకు వచ్చే నీరంతా మిగులు జలాలు లేక వరద జలాలని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఈ జీవోలలో ఏమీ వ్యత్యాసం లేదు. కండిషన్స్ కూడా ఉన్నాయనే సంగతి మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు(ఖమ్మం) : అధ్యక్షా, మైలవరం డ్యామ్ ఇరిగేషన్ డ్యామా, పవర్ డ్యామా? రెండు టీఎంసీల నీటి కేటాయింపును మీరు కృష్ణా ట్రిబ్యునల్‌లో ప్రాజెక్ట్ చేశారా? రేపు జరగబోయే ట్రిబ్యునల్‌లో ఈ రెండు టీఎంసీలను కృష్ణా ట్రిబ్యునల్‌లో ప్రాజెక్ట్ చేశారా లేదా? ఆర్‌టీపిపి ప్రహరీగోడ పక్కనున్న మైలవరం రిజర్వాయర్ నుంచి వారికి ఇవ్వకుండా యాభై, అరవై కిలోమీటర్ల దూరంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌నుంచి ప్రభుత్వ సంస్థ అయిన ఆర్‌టీపీపీకి ఇస్తూ, బ్రహ్మణి స్టీల్స్‌కు ఆ నీటిని ఇవ్వడంలో మతలబు ఏమిటి? గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిమీద ఏమైనా సమీక్ష జరిపి సరిచేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? ఈ విషయాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి): అధ్యక్షా, గతంలో జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా కట్టిన ప్రాజెక్ట్ మైలవరం రిజర్వాయర్. అప్పుడు నాలుగు టీఎంసీల నిల్వ సామర్థ్యంతో కట్టారు. కానీ ఇప్పటిదాకా ఎప్పుడూ దానిలో నాలుగు టీఎంసీల నీరు నిల్వ కాలేదు. నలభై వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని నిర్మించినా, ఇప్పటిదాకా ఇరవై అయిదు వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇస్తున్నారు. మేం గత సంవత్సరం ఒక బృందంగా ఆ ప్రాజెక్టును సందర్శించాం. అక్కడ ఎట్లా ఇచ్చారంటే, డెడ్ స్టోరేజ్‌లో ఉన్న అర టీఎంసీ నీటిని కూడా తరలించే విధంగా జలాశయం మధ్యలో వంద అడుగుల వెడల్పుతో 1.6 కిలోమీటర్ల దూరం రోడ్డు వేశారు. ఆ విధంగా ఉన్న కెపాసిటీ కూడా కుంచించుకపోయే విధంగా రోడ్డు వేశారు. ఆ విధంగా డెడ్ స్టోరేజ్ నీటిని కూడా తీసుకవెళుతున్నారు. ఇప్పటికీ కూడా ఇరవై అయిదు వేల ఎకరాలకు పూర్తిగా నీరు ఇవ్వని పరిస్థితిని ప్రభుత్వం కల్పించింది. బ్రహ్మణి స్టీల్స్‌కు గండికోట నుంచి ఇస్తున్నట్లుగా చెబుతున్నారు. గండికోట జలాశయానికి గాలేరు నది నీరు వస్తుంది. తెలుగుగంగకు గాలేరు, పోతిరెడ్డిపాడు నుంచి నీరు రావాలి. గాలేరు–నగరికి, తెలుగు గంగకు ఎక్కడ నుంచి రావాలి? ఈ నీటిని అంతా తీసుకవెళ్లి గండికోటలో పెట్టి మైలవరం రిజర్వాయర్‌నుంచి వీరికి ఇవ్వాలి కదా! ఆర్‌టీపీపీకి నీటిని తరలించడానికి ఒక టీఎంసీకి సుమారు160 కోట్ల రూపాయలు లెక్కన రెండు టీఎంసీల నీటిని తరలించడానికి 320 కోట్ల రూపాయలు

అదనంగా ఖర్చు అవుతుంది. అలా తరలించిన నీటిని నిల్వ చేసుకోవడానికి ఆర్‌టీపిపి మరలా రిజర్వాయర్ కూడా నిర్మించుకోవల్సి ఉంటుంది. ఈ విధంగా చేసినందువలన విద్యుదుప్పత్తి వ్యయం పెరుగుతుంది, తద్వారా ప్రజలమీద, ప్రభుత్వం మీద భారం పడుతుంది. ఇప్పటికే ఏపి జెన్‌కో, ట్రాన్స్‌కోలు నష్టాలలో నడుస్తున్నాయి. ఈ విధంగా చేయడం ప్రభుత్వం ఒక ప్రైవేట్ పారిశ్రామికవేత్తకు సహాయం చేయడం కాదా? ఎందుకు ఈ విధంగా చేయాల్సి వచ్చింది? ఆర్‌టిపిపి వారు ఎప్పుడో అదనపు నీటిని కేటాయించడం గురించి ప్రభుత్వాన్ని కోరారు. కానీ, వారి విన్నపాన్ని తిరస్కరించి 2008 మే రెండవ తేదీనాడు అడిగిన బ్రహ్మణి స్టీల్స్‌కు ఎందుకు ఇచ్చారు? మీరు ఆ సంస్థకు హెల్ప్ చేయాలని చేశారు. అవునా, కాదా?

శ్రీ ఎం .లింగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు రెండు టీఎంసీలను గండికోట రిజర్వాయర్‌నుంచి మైలవరానికి రిలీజ్ చేసి దాని ద్వారా బ్రహ్మణి స్టీల్స్‌కు ఇస్తామని చెబుతున్నారు. అదే పని ఆర్‌టిపిపి విషయంలో ఈ ప్రభుత్వం ఎందుకు చేయలేదు? బ్రహ్మణి స్టీల్స్‌కు ఇచ్చేటప్పుడు అంతకు ముందు ఆర్‌టిపిపి వారు విస్తరణ కోసం నీరు కావాలని అడిగినపుడు ఆ ప్రతిపాదనను తిరస్కరించి ప్రైవేట్ సంస్థకు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ఆ వెసులుబాటును ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్‌టిపిపికి ఎందుకు కలిగించలేదు? ఫోర్ షోర్‌లో నీటిని తీసుకోమని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టంగా ఉంటే జలాశయం మధ్యలో వంద అడుగుల వెడల్పుతో 1.6 కిలోమీటర్లు మొత్తం అడ్డం వచ్చే విధంగా రోడ్డు నిర్మించిన బ్రహ్మణి సంస్ద పైన ఏమి చర్య తీసుకొన్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, నాగార్జునసాగర్ ఆయకట్టు కింద గుంటూరు, ప్రకాశం జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీరు అందక రెండు వందల కోట్ల రూపాయల విలువైన పంట నష్టపోయారు. కానీ బ్రహ్మణి స్టీల్స్‌కు నీటి కేటాయింపు గురించి కడప సీఈ లెటర్ ఇచ్చారని మంత్రిగారు చెబుతున్నారు. కానీ జీఓలు ఇచ్చే ముందు కనీసం అఖిలపక్షాన్ని పిలవడం గానీ, అన్ని రాజకీయపక్షాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా ప్రభుత్వ రంగ సంస్థ అయిన రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌కు నీటిని కేటాయించకుండా ఆ సంస్థకు నష్టం చేస్తూ, పెద్ద ఎత్తున బ్రహ్మణి స్టీల్స్‌లో అప్పటి ప్రభుత్వ పెద్దలకు వాటాలున్నాయి కాబట్టి, ఆ యాజమాన్యాన్ని మీరు ఉద్ధరించడానికి మీ ఇష్టా రాజ్యం ప్రకారం నీరు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. మైలవరం రిజర్వాయర్‌లో రోడ్డు నిర్మాణానికి బాధ్యులుగా ఇంజనీర్లను సస్పెండ్ చేశారు తప్ప బ్రహ్మణి స్టీల్స్ యాజమాన్యంపై కేసు పెట్టే ధైర్యం మీకు లేదు. అంటే ఆ సంస్థతో ఎందుకు లాలూచీ పడ్డారో చెప్పాలని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ(కూకట్‌పల్లి) : అధ్యక్షా, రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు నేను పూర్తిగా అనుకూలం. పెద్ద పరిశ్రమలు రాష్ట్రంలో వస్తే వాటికి అదనంగా నీరు ఇవ్వాల్సిందే. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉండగా అయిదు కోట్ల రూపాయలు మంజూరు చేసి సంవత్సర కాలంలో మైలవరం రిజర్వాయర్‌ను రికార్డు సాయిలోపూర్తి చేశారు. పెద్దలు, ముఖ్యమంత్రి రోశయ్యగారికి, మిగిలినవారికి ఆ రోజులు జ్ఞప్తి ఉంటాయి. ప్రధానంగా రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌కు నీటిని అందించేందుకు, ఆ ప్రాంత రైతులకు సాగునీటిని అందించేందుకు ఆ ప్రాజెక్టును ఉద్దేశించారు. ప్రభుత్వ రంగంలోని విద్యుదుత్పత్తి సంస్థలలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించలేకపోయినట్లయితే ఈ ప్రభుత్వం మీద, సభ మీద, ఖజానా మీద విపరీతమైన భారం పెరిగిపోతుంది. అలాంటప్పుడు పది కిలోమీటర్ల దూరంలో ఉండే గంటికోట రిజర్వాయర్

నుంచి రెండు టీఎంసీల నీటిని మైలవరం రిజర్వాయర్‌కు అక్కడనుంచి రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌కు కేటాయించకుండా యాభై, అరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న నీటిని ఆర్‌టిపిపికి కేటాయించడం, అందుకోసం 165 కోట్ల రూపాయలను ఒక్కో టీఎంసీ తరలించడానికి వెచ్చించడం భావ్యం కాదు. అదే ప్రైవేట్ రంగంలో స్థాపించిన బ్రహ్మణి స్టీల్స్‌లో కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగితే ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క రూపాయి ఉత్పత్తి వ్యయం పెరిగితే వారు అమ్ముకోగలరు. వారికి దగ్గరగా ఉన్న రిజర్వాయర్‌నుంచి నీరివ్వడం ఖచ్చితంగా ప్రభుత్వ ప్రయోజనాన్ని, ప్రజా ప్రయోజనాల్ని దెబ్బ తీస్తుంది. నేను ఆరోపణలు చేయడం లేదు. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా ప్రజల ప్రయోజనాన్ని కాపాడాలి. పరిశ్రమలు ఉత్పత్తికి అవసరమైన నీరు కోరుకునే హక్కు ఉంది. వారికి నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉందని నేను పూర్తిగా నమ్ముతున్నాను.

ఉ.9.50

కానీ ప్రజా ప్రయోజనాలు దెబ్బ తీస్తున్నప్పుడు ఈ నీటిని మీరు గండికోట నుండి ఆర్‌టిపిపికి ఎప్పటికైనా కేటాయించండి. దూరంగా ఉన్న నీటిని వారికి కేటాయించండి. ప్రతిష్టకు పోకుండా తప్పిదాన్ని సరి చేయండి. లేకపోయినట్లైతే అనవసరంగా రాష్ట్రంలో పారిశ్రామికీకరణ మీద ప్రజలకు వ్యతిరేక భావం వస్తుంది. మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నది, మీరు జోక్యం చేసుకొని ఆ పని చేస్తారా?

శ్రీ సి. ఆది నారాయణ రెడ్డి (జమ్మలమడుగు) : సార్, మైలవరం రిజర్వాయర్ నుండి ఆర్‌టిపిపికి చంద్రబాబు నాయుడు గారి గవర్నమెంటులో కూడా నీటిని సప్లై చేసిన విషయం వాస్తవం. బ్రాహ్మణి స్టీల్ ఫ్యాక్టరీ వాళ్లు గండికోట నుండి గానీ, మైలవరం నుండి గానీ నీళ్లిస్తేనే మేము అక్కడ ఫ్యాక్టరీ పెడతామంటే వాళ్లకు ఆ ఛాన్స్ ఇచ్చారు. రాజశేఖర్‌రెడ్డి గారు ఉన్నప్పుడు వీళ్లు ఎన్ని రకాలుగానో అబ్‌జెక్షన్ పెట్టారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

వినండి. సార్, ఈ బ్రాహ్మణి స్టీల్ ఫ్యాక్టరీ రాకుండా ఎన్ని రకాలుగా అడ్డు పెట్టాలో, అన్ని రకాలుగా వీళ్లు అడ్డు పెట్టారు. అది పూర్తి డ్రై ల్యాండ్. ఒక్క ఎకరాలో కూడా ఇబ్బంది రాకుండా ఏ రైతుకూ ఇబ్బంది రాకుండా ఎవరికీ ఇబ్బంది రాకుండా జరిగే ఫ్యాక్టరీని వీళ్లు అడ్డుపడాలనే ప్లాన్‌లో భాగంగా

ఇవన్నీ అబ్‌జెక్షన్లు పెడుతున్నారు. మాది జమ్మలమడుగు నియోజక వర్గం. ఎర్రగుడ్ల ఆర్‌టిపిపి కూడా మా నియోజక వర్గంలో ఉన్నది. ఈసారి ఎలక్షన్లలో వీళ్లు అబ్‌జెక్షన్ పెట్టినా నేను ఈ నియోజక వర్గం నుంచే 8 వేల ఓట్ల తేడాతో గెలిచాను. అక్కడి పరిస్థితి నాకు తెలుసు. వీళ్లు అబ్‌జెక్షన్ పెట్టినా, స్వయంగా వచ్చి చూసినా కొంపలు మునిగేదేమీ లేదు. వాస్తవంగా ఆర్‌టిపిపి కంటిన్యూ కావాలి. లింగారెడ్డి గారు అడుగుతున్నారూ.......

మిస్టర్ స్పీకర్ : పేరు ప్రస్తావన చేయొద్దండి.

శ్రీ సి.ఆదినారాయణ రెడ్డి : సార్, ప్రొద్దుటూరులో డ్రింకింగ్ వాటర్ పర్పస్‌గా కూడా బ్రహ్మం సాగర్ నుంచి నీళ్లు రావడం ఆయనకు కూడా ఉపయోగమే. అన్ని రకాలుగా ఉపయోగకరమైన పరిస్థితి ఉంది. మైలవరంలో నీళ్లు పారలేదని రాజశేఖర్‌రెడ్డి గారు రూ.150 కోట్లతో ఆధునికీకరణ కార్యక్రమం కూడా పూర్తి చేశారు. ఇన్ని రకాలుగా మంచి చేసిన కార్యక్రమాన్ని వీళ్లు అడ్డుకోవాలని అడ్డుకోవడమే తప్ప మరొక ప్రయోజనం ఏమీ లేదు. మీరు కూడా ఆలోచించండి.

(శ్రీ ఎ.రేవంత్‌రెడ్డిచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఒక్కొక్కళ్లు ఒక్కొక్క మాట మాట్లాడితే ఎట్లాగండీ? మీ లీడర్ మాట్లాడతామంటున్నారు, మీరు కాదంటున్నారు. Please take your seat.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, దాదాపు ఆరుగురు మాట్లాడారు. ఇది ప్రశ్నల సమయం. నేను వివరణ ఇవ్వడానికి చాలా సమయం పడుతుంది. ఇది ఇంకేదన్నా చర్చలో వచ్చి ఉంటే బాగుండేదేమో. కానీ ప్రశ్నల సమయంలో వచ్చింది. నాకేమో మీరు ఎక్కువ సమయం ఇవ్వడం లేదు. తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ కేటాయింపు మంచిది కాదు, మరలా ఏమన్నా సమీక్షిస్తారా అని అడిగారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (మైక్ లేకుండా) : ఎందుకు కేటాయించారని నేను అడగలేదు.
మైలవరం డ్యామ్ ఇరిగేషన్ డ్యామా, ఇండస్ట్రియల్ డ్యామా? మీరు తీసుకునే రెండు టీఎంసీల నీటిని మీరు కృష్ణా ట్రిబ్యునల్‌లో ప్రాజెక్ట్ చేశారా లేదా? దీని వల్ల రైతాంగానికి నష్టం జరిగే మాట వాస్తవమా, కాదా? ఆర్‌టిపిపి, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ స్కీము పనులు రికార్డు టైములో పూర్తి చేసి రాయలసీమకు కరెంటు ఇచ్చిన విషయం వాస్తవమా, కాదా? ఆ విషయాలను చెప్పమని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇంత మంది అడిగితే సమయం ఉంటుందంటారా? ఇది పూర్తి స్థాయిలో సమీక్షించిన తరువాతనే, ఆర్‌టిపిపికి reliability point of view లో ఆలోచన చేసిన పిమ్మటనే ఈ నీటి కేటాయింపు జరిగిందన్న వాస్తవాన్ని, అందులో భాగంగా ఇది కొంత నికర జలాలు, ఫ్లడ్ వాటర్ మీద ఆధారపడి ఉన్న స్కీములలో ఉన్నది కాబట్టి దీనికి ఇంత కంటే వేరే మార్గం లేదు కాబట్టి మైలవరం రిజర్వాయర్ నుండి చాలా తక్కువ నీటి లభ్యత ఉన్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు చే అంతరాయం)

చెప్పనివ్వండి.

MR.SPEAKER : Please let him conclude.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఏదన్నా పని చేస్తే దోషులుగా నిలబెట్టడమే పనైతే ఎట్లా సార్? దానికి నేను చెబుతా అంటున్నాను గదా, ముద్దు కృష్ణమ నాయుడు గారూ, మీరు చాలా అనుభవజ్ఞులు. మీకు నేను సమాధానం చెబుతాను. నాకు సమయమివ్వండి. లేకపోతే మరోచోట చెప్పండి.

MR.SPEAKER : Minister garu, please don't listen to them.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది కాదు అధ్యక్షా, ఇంత మంది అడిగిన తరువాత నేను సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంటే, సమయం తక్కువ ఉంటే ప్రభుత్వాన్ని గానీ, నన్ను గానీ దోషిగా నిలబెట్టే అవకాశం ఉంటుంది. నేను వివరంగా చెప్పగలుగుతాను. నాకు సమయం ఇవ్వండి. లేకపోతే ఒకరోజు మీటింగ్ పెట్టైనా చెబుతాను. We will discuss all the issues, no problem. కానీ ప్రభుత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనైనా ప్రైవేట్ కంపెనీలకు మేలు చేయాలని గానీ లేకపోతే ప్రభుత్వ సంస్థలకు ఎక్కువ ఖర్చుతో చేయాలనే ఉద్దేశం లేనే లేదు. ఈ కన్సర్న్ గానీ కమిట్‌మెంట్ గానీ మీతోపాటు మాకు కూడా ఉంది. ముఖ్యంగా గండికోట నుండి నీళ్లిచ్చే విషయంలో మీరు గమనించాలి, Gandikota Reservoir is under construction. చాలా ఇష్యూలు పెండింగ్‌లో ఉన్నాయి. ఫారెస్ట్ క్లియరెన్స్, రైల్వేస్, ఆర్ అండ్ ఆర్ ఇవన్నీ చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ ఒక్కొక్కటీ సాల్వ్ చేస్తున్నాం. బ్రాహ్మణి స్టీల్స్ ప్రొడక్షన్‌కు ఎప్పుడు వస్తుందో ఇంకా తెలియదు. కానీ ఆర్‌టిపిపి చివర దశలో ఇప్పటికే నీళ్లవసరం ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ పైప్‌లైన్ వేయడం జరిగింది. ఒక reliability point of view లో ఈ నీటిని కేటాయించడం జరిగిందనే విషయాన్ని నేను తెలియచేస్తున్నాను. ఇందులో ఎవరికో మేలు చేయాలనే ఉద్దేశం గానీ ప్రభుత్వ సంస్థలకు నష్టం కలిగించాలని గానీ, ఎక్కువ ఖర్చు పెట్టించాలనే విషయం వాస్తవం కానే కాదనే విషయాన్ని నేను చాలా స్పష్టంగా, అథారిటేటివ్‌గా, కేటగారికల్‌గా చెబుతున్నాను.

ఉమా మహేశ్వరరావు గారు సి.ఈ. రిపోర్టు మీద ఏదో చేశారని అడిగారు. సాధారణంగా ప్రతి ప్రాజెక్టులో కూడా త్రాగు నీటి అవసరాలకు మొదటి ప్రయారిటీ. తరువాత విద్యుదుత్పాదనకు రెండవ ప్రాధాన్యత, మూడవది ఇరిగేషన్ అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోమని నేను కోరుతున్నాను. రాయలసీమ ప్రాంతంలోని పవర్ ప్లాంట్‌కు అవసరమయ్యే నీటిని రిలయబులిటీని దృష్టిలో పెట్టుకునే కేటాయింపులు జరిగాయి తప్ప వేరే ఉద్దేశాలు ఆపాదించడానికి ఆస్కారం లేదనే విషయాన్ని నేను స్పష్టంగా చెబుతున్నాను. జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ, ఈ విషయంలో ప్రతిష్టకు పోకుండా మరలా ఒకసారి సమీక్షిస్తారా దగ్గరలో నున్న మైలవరం నుంచి ఇస్తారా అని అడిగారు. దానికి సమాధానం, గండికోట రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కాలేదు. మైలవరం నుంచి ఇచ్చే నీళ్లు కూడా గండికోటకు ఇచ్చిన తరువాతనే మైలవరంకి నీళ్లు ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రస్తుతానికి మాత్రం 0.59 టిఎంసీలు మాత్రమే మైలవరం కన్‌స్ట్రక్షన్ వర్క్స్ కోసం కేటాయించబడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

(శ్రీ మోత్కుపల్లి నరసింహులు చే అంతరాయం)

మీరు చెప్పేది వినపడడం లేదు. మీరు లేచి మైక్‌లో అడిగితే చెబుతాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, మీరు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నీళ్లు రోడ్డు వేసారని, దీనికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేదని, చర్యలు తీసుకోలేదని అన్నారు. There was an unauthorized embankment constructed by Company and it was totally removed by the Company based on the instructions of the Government. In this case, two negligent Officers were suspended and finally for intake the design was approved by the C.E., CDO., of the Irrigation Department. ఈ విషయంలో ఆందోళన అవసరం లేదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. 02.05.2008 తేదీన ఒక మెమో ఇచ్చారు. Memo No.18057, dated 02.05.2008, ఇందులో చెప్పింది, ఇంతకు ముందే మంత్రి గారు కూడా మాట్లాడుతూ చెప్పారు, సభలోని అన్ని పార్టీల వాళ్లూ ఎనలైజ్ చేసుకోవాలి. గవర్నమెంట్ ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారు, మంత్రి గారు ఏం సమాధానం చెబుతున్నారనే విషయం ప్రజలకు కూడా తెలియాలి. మీరు కూడా కొంచెం టైమిచ్చి ఒకసారి అవగాహన చేసుకోవాలని కోరుతున్నాను. నాకు ఎక్కువ టైమ్ అవసరం లేదు, రెండు, మూడు నిమిషాలు చాలు.

ఏపీజెన్‌కో వాళ్లు గవర్నమెంటుని వాటర్ ఇవ్వమని అడిగారు. అది కూడా 1000 మెగావాట్లు అదనంగా కరెంట్ ఉత్పత్తి చేస్తాం, మీరు మాకు వాటర్ ఇవ్వండని అడిగారు. ఆ లెటర్ మీద వీళ్లు రాసింది, "After careful examination of the report by the Chief Engineer, Cuddapah received in the reference 4th cited, the Government hereby approved the proposal for allocation of 2 TMC of water from SPVB Reservoir with a condition that the Genco should make arrangements to draw 2 TMC of water during July October ie., when the feeder channel flows from Srisailam Velugodu system are available."

ఉ.10.00

అంటే అధ్యక్షా, ఇది ఎప్పుడైతే సీజన్ వస్తుందో, ఆ సీజన్లోనే డ్రాచేసుకోమన్నారు. వాళ్లు అడిగింది ఎక్కడ అధ్యక్షా.. వెలుగోడులో ఇవ్వమని అడిగితే, వీలుకాదన్నారు. I am sorry, వెలుగోడు కాదు.. మైలవరంలో ఇవ్వమంటే, వీలుకాదు, పాజిబులిటీ లేదని చెప్పి, 02.05.2008లో లెటర్ ఇస్యూ, రిజక్ట్ చేశారు. రిజక్ట్ చేసి, ఆల్టర్‌నేటివ్ క్రింద బ్రంహ్మంసాగర్‌లో ఇచ్చారు. అదే వారం రోజుల్లో అధ్యక్షా.. same Officer, ఆఫీసర్ కూడా మారలేదు. అదే ఆఫీసర్ రాజీవ్ రంజన్ మిశ్రా, Same Officer, same Secretary. He has given a letter on 9-5-2007.

" In the circumstances reported above, Government after careful examination of the proposal, hereby accord permission for drawal of water by connecting an in-take well in the foreshore of Mylavaram Reservoir instead of Gandikota Reservoir and also for the release of 2 TMC of water allotted to Brahmini Steels from Gandikota Reservoir to Mylavaram Reservoir to enable the industry to draw water from Mylavaram Reservoir fore-shore subject to the condition that no water shall be drawn from the storage of Mylavaram Reservoir without the corresponding release of water from the Gandikota Reservoir on usual terms and conditions."

అంటే అధ్యక్షా, దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే, వారం రోజుల లోపట, ఆర్‌టిపిపికి వెయ్యి మెగావాట్లకు నీళ్లు కావాలని అడిగితే, సాధ్యంకాదు బ్రంహ్మంసాగర్ నుంచి తెచ్చుకోమని చెప్పి, అదే వారంలోపల ప్రాసెస్ చేసి, అన్నీ చేసి, అదే బ్రాంహ్మణీ స్టీల్స్‌కి 2 టిఎంసీల నీళ్లిచ్చారు. అదే రిజర్వాయర్‌లో ఇచ్చారు. నేను అడుగుతున్నాను.. ఎవరి ఇంట్రస్ట్‌ను మీరు కాపాడుతున్నారు. ఆ రెండు టీఎంసీలు కూడా సీజనల్‌గా ఇచ్చారు. సీజన్లో ఒక టీఎంసీ నీటిని తీసుకురావాలంటే రూ.165 కోట్లు, రెండు టీఎంసీల వాటర్ కావాలంటే రూ.330 కోట్లు ప్లస్ రిజర్వాయర్. ఇది జూలై, సెప్టెంబర్ మాసాలలో, కేవలం కాలువలో నీళ్లు వచ్చినప్పుడే లిఫ్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా మీరు ఆలోచిస్తే, ఇంకొక రిజర్వాయర్ కట్టాలి. నేను ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే.. ముఖ్యమంత్రిగారు వెళ్లారు. దీని విషయంలో మేజర్‌గా మీరు చెప్పాల్సింది.. ఆర్‌టీపీపీ మీకు ముఖ్యమా, పవర్ జనరేషన్ ముఖ్యమా? రూ.400 కోట్లు ఫేవర్ చేసేవిధంగా బ్రంహ్మణీ స్టీల్స్‌కి ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? ఒక వేళ, వాళ్లు ఇండస్ట్రీ పెట్టాలంటే, వారు పెట్టుకోవాలి, మీ దగ్గరుండే నీళ్లు మీరు ఇవ్వాలి తప్పా, ఆర్‌టీపీపీకి ఇచ్చే నీళ్లను క్యాన్సల్ చేసి, గవర్నమెంట్ అండర్టేకింగ్ కాదని, రూ.400 కోట్ల ఆర్‌టీపీపీ పై భారం వేసి, ఒక ప్రైవేటు సంస్థకి మీరివ్వడం కరెక్ట్ కాదు. ఇది ముఖ్యమంత్రిగారు కూడా వస్తే, క్లారిటీ వస్తుంది. నేను అనుకొంటున్నాను.. అపోజిషన్ పార్టీ సభ్యులందరికీ క్లారిటీ వచ్చిందనుకొంటున్నాను. చాలా స్పష్టంగా చెప్పాను, అర్థం కాకపోతే మళ్లీ చెబుతాను. ఈ హౌస్‌లో కూడా అందర్నీ అర్థం చేసుకోమనండి. నేను ఒక్కటే మిమ్మల్ని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఇస్యూని సమర్థిస్తే మాత్రం మిమ్మల్ని పబ్లిక్ వదిలిపెట్టరు. మీరు కావాలంటే, ఎక్కడికైనా డిబేట్‌కి వస్తాం.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు కొందరు వారి స్థానాలలో నిలిచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడి ప్రసంగానికి అంతరాయం కలిగించసాగారు)

మీరు మమ్మల్ని వెకిలి చేయవచ్చు, ఎగతాళి చేయవచ్చు. దీనికి సమాధానం చెప్పి, మీరు ఏదైనా చెప్పండి, మేము ఒప్పుకుంటాం.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ టేక్ యువర్ సీట్.. అదినారాయణ రెడ్డిగారూ..

శ్రీ సి.ఆది నారాయణ రెడ్డి : అధ్యక్షా...

(ఈ సందర్భంలో గౌరవ సభాపతిగారు శ్రీ సి.ఆది నారాయణ రెడ్డిగారికి అవకాశమివ్వడం పట్ల ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేయడం ద్వారా సభకు అంతరాయం)

MR.SPEAKER: Your leader has spoken, what are you talking ? Please take your seat.

శ్రీ సి.ఆది నారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారు రూ.330 కోట్లంటారు.. రూ.400 కోట్లంటారు...

MR.SPEAKER: Please direct question to the Minister not to Naidu garu..

(ఈ సందర్భంలో గౌరవ సభాపతిగారు శ్రీ సి.ఆది నారాయణ రెడ్డిగారికి అవకాశమివ్వడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, సదరు అవకాశాన్ని సంబంధిత మంత్రిగారికి ఇవ్వాల్సిందిగా ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు గౌరవ సభాపతిగారిని కోరసాగారు.)

MR.SPEAKER: Please take your seat.

శ్రీ సి.ఆది నారాయణ రెడ్డి : అధ్యక్షా, ఆర్‌టీపీపీకి వాటర్ మైలవరం నుండి ఇవ్వాలి. వాళ్లు అడిగింది కూడా మైలవరం నుండి ఇవ్వమనే అడిగారు. కాని వీలుకాదు, పరిస్థితులను బట్టి, గండికోట నీళ్లు వస్తే మైలవరానికిచ్చి, మైలవరం నుంచి బ్రాహ్మణీ ఫ్యాక్టరీకి ఇచ్చేవిధంగా గత ముఖ్యమంత్రిగారు ప్లాన్ చేశారు. వాస్తవానికి గండికోట డ్యాంకు ఎన్నిసార్లు శంఖుస్థాపన చేశారు? ఏమైనా కార్యక్రమాలు మొదలుపెట్టారా?

(ఈ సందర్భంలో గౌరవ సభాపతిగారు శ్రీ సి.ఆది నారాయణ రెడ్డిగారికి అవకాశమివ్వడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, సదరు అవకాశాన్ని సంబంధిత మంత్రిగారికి ఇవ్వాల్సిందిగా ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు గౌరవ సభాపతిగారిని కోరసాగారు.)

MR.SPEAKER: It is an important issue, Please sit down. మీ ఇష్టం వచ్చినట్లు ఈ హౌస్ నడవదండీ.. Please take your seat. He is also MLA, Please sit down. ఇకనుంచి మీకు

సంబంధం లేని క్వశ్చన్స్‌లో మీకు అవకాశం ఇవ్వను. He is sitting MLA there, he has got a right to ask. You cannot question my judgment. Please take your seat.

శ్రీ సి.ఆది నారాయణ రెడ్డి : అధ్యక్షా, రేవంత్ రెడ్డిగారు ఎవరు సార్? ప్రతి అంశంలో ప్రశ్నలు వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఆ వైపు పోవద్దండి. ఈ అంశానికి సంబంధించిన ఎవైనా ప్రశ్నలుంటే సంబంధిత మంత్రిగారిని అడగండి.

శ్రీ సి.ఆది నారాయణ రెడ్డి : అధ్యక్షా, వాస్తవ పరిస్థితులేమంటే.. డా.రాజశేఖరరెడ్డిగారి పుణ్యమా అని గండికోట డ్యామ్ పూర్తిగా కట్టడం పూర్తికావచ్చింది. చిన్నచిన్న సమస్యలు తప్పా, మేజర్ సమస్యలేమి లేవు. ఈ లోపల గండికోటకు నీళ్లు తెచ్చుకునే దాంట్లో భాగంగా మొన్ననే వారం క్రిందట, శ్రీశైలం నుంచి మైలవరానికి 2 టిఎంసీలు ప్లాన్ చేసి, అందులో కొంత వాటర్‌ను అవుకు నుంచి విడుదల చేయడం జరిగింది. ఒక వైపు మైలవరాన్ని పికప్ చేసి, దాని ద్వారా ఆర్‌టీపీపీకి అయితేనేమి, రైతులకైతేనేమి ఇవ్వడానికి, అధునికీకరణ కార్యక్రమాలను కూడా పూర్తి చేయించిన ఘనత డా.రాజశేఖరరెడ్డిగారిది. ఇన్ని రకాలుగా కార్యక్రమాలు చేసి, బ్రాహ్మణీ ఫ్యాక్టరీ రావాలి, ఆర్‌టీపీపీ బాగుపడాలి, అనే ఈ రెండు ఉద్దేశాలతో అన్ని రకాలుగా ప్లాన్ చేసినందుకు డా.రాజశేఖర రడ్డిగారిని కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు, మొత్తం ప్రతిపక్షాల నాయకులందరు ముక్తకంఠంతో ఏకీభవించాల్సింది పోయి, విమర్శించడం సిగ్గుచేటు.

MR.SPEAKER: Ramachandra Reddy garu....

(ఈ సందర్భంలో గౌరవ సభాపతిగారు శ్రీ కె.రామచంద్రారెడ్డి గారికి అవకాశమివ్వడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, సదరు అవకాశాన్ని సంబంధిత మంత్రిగారికి ఇవ్వాల్సిందిగా కోరుతూ, సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: Please take your seat. Are you dictating terms as to whom I should give a chance to speak?

శ్రీ కె.రామచంద్రారెడ్డి (రాయదుర్గం): అధ్యక్షా, ఆ రోజు దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారిని వాటర్ అడిగినప్పుడు...

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం కొనసాగింది)

అధ్యక్షా, ఆ రోజు దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారితో, మేం ఇండస్ట్రీ పెడతామని చెప్పిన రోజున, వారు చెప్పారు.. గండికోటలో వాటర్ అస్యూర్డ్‌గా దొరకదూ.. వరదలు వస్తే మాత్రమే గండికోటకు వాటర్ వస్తుంది, గండికోట నుంచి నీరు విడుదల చేసిన తరువాతనే మైలవరంలో మీరు డ్రాచేసుకోవాలని చెప్పి, రాజశేఖరరెడ్డిగారు చెబితే.. మాకది అష్యూర్డ్ వాటర్ కాదు.. మాకు అష్యూర్డ్ వాటర్ వేరేచోట నుండి ఇప్పించండని అడిగితే.. నేను ఒప్పుకోనూ.. ఆర్‌టీపీపీకి అష్యూర్డ్ వాటర్ కావాలి.. పవర్ సెక్టార్‌కి ప్రయారిటీ ఉంది. కాబట్టి, గండికోట వాటర్‌ని ఆర్‌టీపీపీకి ఇవ్వలేము. ఎందుకంటే, గండికోటకు వాటర్ వచ్చేది గ్యారంటీనో, లేదో అని ఆరోజున చెప్పారు. గండికోటకు వాటర్ వచ్చేదే గ్యారంటీ లేదన్నప్పుడు, ఆర్‌టీపీపీ

దానిపైన ఆధారపడితే ప్రజలకు నష్టం కలుగుతుంది. కాబట్టి, ఆర్‌టీపీపీకి ఒక అష్యూర్డ్ సోర్స్ నుంచి మేము వాటర్ ఇస్తాము. (ఈ సందర్భంలో మైక్ కట్ అయ్యింది)

MR.SPEAKER: Please take your seat.

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింది.)

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు (పాలకుర్తి): రేవంత్‌రెడ్డిగారికి అవకాశమివ్వండి సార్..

Sri DHULIPALLA NARENDRA KUMAR: Point of order sir ( repeatedly)

MR.SPEAKER: Please take your seat Minister garu..

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం కొనసాగింది.)

MR.SPEAKER: You don't want to respect your Leader? Your leader has asked something. Let him respond. What is this? Please take your seat.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకునితో ఒక అంశం మీద నేను ఏకీభవిస్తున్నాను. అది, విద్యుదుత్పత్తి ముఖ్యమా ఇండస్ట్రీలు ముఖ్యమా అని అన్నారు. సరే ఏదేమైనా విద్యుదుత్పత్తి ముఖ్యమని వారు ప్రస్తావించిన అంశంతో నేను ఏకీభవిస్తున్నాను. అందుకే ఈ విషయంలో ప్రభుత్వం...

(ఈ సందర్భంలో తాను ఆ విధంగా మాట్లాడలేదని, తనకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: He has not spoken anything wrong.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను అడిగింది.. ప్రభుత్వ సంస్థ ఆర్‌టీపీపీ ముఖ్యమా ప్రైవేటు సంస్థ ముఖ్యమా అని అంటే విద్యుచ్ఛక్తి ముఖ్యమా ఇండస్ట్రీలు ముఖ్యమా అని అడిగారని మంత్రిగారు చెబుతున్నారు. This type of misleading is not correct..

MR.SPEAKER: Yes, O.K.

SRI PONNALA LAKSHMAIAH: I stand corrected. ఆర్‌టీపీపీది విద్యుదుత్పత్తి మాత్రమే అనే సంగతి నేను అర్థం చేసుకున్నాను. అయితే ఇది ముఖ్యం కాబట్టి, దీనికి నీటి లభ్యత ఎలా ఉండాలనే దాని మీద, ఆలోచన చేసి తీసుకున్న నిర్ణయం అది. ఆషామాషీగా తీసుకున్న నిర్ణయం కాదు. మీకు ఒక విషయాన్ని చూపిస్తాను. 1985 నుంచి 2009-10 వరకు మైలవరం డ్యామ్‌కు వచ్చిన నీళ్ల వివరాలు, ఇక్కడ నేను తెలియజేస్తున్నాను. ఇది ఎప్పుడు కూడా 3 టీఎంసీల కంటే ఎక్కువ రాలేదనేది నగ్న సత్యం. కాని, ఎస్‌పీవిబిఆర్ నుంచి 2005-06లో 5.8 టిఎంసీలు వచ్చాయి. 2006-07లో 9.38 టిఎంసీలు, 2007-08లో

4.3 టిఎంసీలు, 2008-09లో 5.36 టిఎంసీలు, 2009-10 నుంచి 2.65 టిఎంసీలు, దీని కెపాసిటీ 17 టిఎంసీల వరకు ఉన్నా వాస్తవాన్ని కూడా గుర్తించాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో " సక్రమమైన సమాధానాన్ని గౌరవ మంత్రిగారు ఇవ్వడం లేదు" అని గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు మరియు ఎం.నర్సింహులుగార్లు అనసాగారు)

ఉ.10.10

దీని కెపాసిటి 17 టి.ఎం.సి.ల వరకు వున్న వాస్తవాన్ని కూడా గుర్తించాలని నేను కోరుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ అయిన తెలుగు దేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాక ర్‌రావు, పి.మహేందర్‌రెడ్డి తదితరులచే అంతరాయం)

MR.SPEAKER: You don't want answer of the Minister. I will go on to the next question. I can't help you. Please take your seat. Don't disturb while he is answering. Take your seat. Please sit down Mr.Narasimhulu. Please resume your seat.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఇక్కడ ఈ విషయాలను దృష్టిలో పెట్టుకోవాలి. నేను మొదట్లోనే చెప్పాను అధ్యక్షా. విద్యుత్ ఉత్పాదన ప్రభుత్వ రంగ సంస్థకు అవసరం కాబట్టి రిలియబిలిటిని దృష్టిలో పెట్టుకుని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జలాశయం నుంచి నీటిని ఇచ్చే మాటకు ప్రభుత్వం కట్టుబడి వుంది. అక్కడ విద్యుత్ ఉత్పాదనకు తప్పనిసరిగా నీటిని రిలియబిలిటి ప్రకారం తీసుకోవడం మంచిదనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది కాబట్టే ఇవ్వడం జరిగింది. Whereas, బ్రహ్మిణి స్టీల్స్‌కు గండికోట రిజర్వాయర్ పూర్తి అయిన తరు వాత, గండికోట రిజర్వాయర్‌కు వచ్చే వరద జలాలను మైలవరం ప్రాజెక్టుకు ఇస్తూ, దాని నుంచి భవిష్యత్తులో ఇవ్వాలనేటటువంటి నిర్ణయమనేది, ఈ వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరుతున్నాను తప్ప, ఇందులో ఆందోళనలకు గానీ, ఎటువంటి అనుమానాలకు గానీ తావులేదు. ప్రభుత్వ చిత్తశుద్ధిని ఏమాత్రం శంకించకూడదనే విషయాన్ని నేను మీద్వారా గౌరవ సభ్యులకు గుర్తుచేస్తున్నాను.

MR.SPEAKER: Yes. You would like to respond. A.Revanth Reddy garu.

( Sri Kanna Babu rose to speak)

I will give you a chance Kanna Babu garu.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఇంత ముఖ్యమైన, చాలా ప్రాధాన్యత సంతరించుకున్న చర్చ సభలో జరుగుతుంది. దయచేసి ముఖ్యమంత్రిగారు సభలోకి వచ్చే విధంగా తమరు ఆదేశాలివ్వమని నేను కోరు తున్నాను.

MR.SPEAKER: See Reventh Reddy garu, there are two Houses going on here. కౌన్సిల్ కూడా జరుగుతుంది కదండి. కాబట్టి వారు కౌన్సిల్‌కు వెళ్లారు.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం భాగస్వామ్యం వుండే సభ్యు లుగానీ, వ్యక్తిగత ప్రయోజనాలు వుండే సభ్యులు గానీ చర్చలో పాల్గొనకూడదు. ఇది ఎతిక్స్‌కు వ్యతిరేకం. కానీ,

ఈరోజు కంపెనీలో భాగస్వామ్యులైన వ్యక్తులు ప్రభుత్వం తరుఫున వకాల్తా పుచ్చుకుని సమాధానాలిచ్చే విధంగా ఉపాన్యాసాలిస్తూ వుంటే మాకు కాస్త ఇబ్బందికరంగా వుంది. కాబట్టి తమరు ఒకసారి...........

మిస్టర్ స్పీకర్: ప్రభుత్వంతో ఆయనకు సంబంధం లేదండి. He (Sri C.Adi Narayana Reddy) is an M.L.A. here. Government is different. Legislature is different.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి: ప్రభుత్వం కాదు సార్. బ్రహ్మిణి స్టీల్స్‌కు సంబంధించి భాగస్వామ్యం వుండి, వ్యక్తిగత ప్రయోజనాలుండే సభ్యులతో మీరు మాట్లాడించడం జరిగింది. ఇది ఎతిక్స్‌కు వ్యతిరేకం.

MR.SPEAKER: One minute. Please sit down Reventh Reddy garu. See, like you are a Member, he is also a Member. ఆయనకు తెలిసిన ఇన్‌ఫర్మేషన్ సభకు తెలియజేస్తున్నాడు. There is nothing wrong. You are not pleading on his behalf. He is only giving the information to the best of his knowledge, to the House.

(తెలుగు దేశం పార్టీ సభ్యుడైనశ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నిలబడి మాట్లాడేందుకు ప్రయత్నించాడు).

MR.SPEAKER: Please sit down. మీరు నిలబడితే రేవంత్ రెడ్డి గారు కనబడరు.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, నేను మంత్రిగారిని సూటిగా మీద్వారా అడిగేదేమిటంటే, వెలుగోడు రిజర్వాయర్ నుంచి శ్రీ పోతులూరి వీరబ్రహేంద్రస్వామి రిజర్వాయర్‌కు ఈ సంవత్సరం కృష్ణా జలాల్లో,

(అధికార పార్టీ సభ్యులైన డా.సాకె శైలజానాథ్ సర్వశ్రీ కాపు రామచంద్రారెడ్డి, , జి. శ్రీకాంత్ రెడ్డి తదితరులచే అంతరాయం)

కృష్ణా జలాల్లో 25 లక్షల టి.ఎం.సి. వరద జలాలు వచ్చినప్పుడు, వెలుగోడు రిజర్వాయర్ నుండి బ్రహ్మసాగర్ రిజర్వాయర్‌కు వదిలిన నీళ్లు ఏమైనాయని అడిగాను. ఇంతవరకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

(అధికార పార్టీ సభ్యుడైన శ్రీ కాపు రామచంద్రా రెడ్డి అభ్యంతరం చెప్పారు.)

MR.SPEAKER: Please sit down Mr.Ramachandra Reddy. First you sit down. మీరు కాసేపు కూర్చోండి. కూర్చునాక మళ్లీ మాట్లాడండి. Don't get angry. Yes. Reventh Reddy garu.

(అంతరాయం)

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, జి.వో.ఎం.ఎస్.నెం. 84, తేది. 9.5.2009న ఇచ్చిన ఆర్డర్‌లో ఏమున్నదంటే, ''Drawing water without any interruption throughout year, an intake well is to be constructed in the back water''. అంటే త్రూ అవుట్ ది ఇయర్, అన్ ఇంటరప్టెడ్‌గా బ్రహ్మిణి స్టీల్స్ వారు నీళ్లు తీసుకోవచ్చని చెబుతూ, వాళ్లకిచ్చిన జి.వో. లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

అధ్యక్షా, అదే విధంగా మనం ఆర్.టి.పి.పి.కిచ్చిన ఆర్డర్‌లో ఏమున్నదంటే, ''2 T.M.C. water from S.P.V.P. Reservoir will, on condition that A.P.Genco should make arrangements to draw their required 2 T.M.C. water during the year July to October''. అధ్యక్షా, నేనేమంటున్నానంటే, డైరెక్ట్‌గా, అన్ ఇంటరప్‌టెడ్‌గా ఒక ప్రయివేట్ కంపెనీకి సంవత్సరం పొడువునా రిజర్వాయర్‌లో నుండి నీరు తీసుకోవచ్చని ఆదేశాలిచ్చిన ప్రభుత్వం, ప్రజలకు సంబంధించి మొత్తం వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి జులై మాసం నుండి అక్టోబర్ మాసం వరకు 68 కిలోమీటర్ల దూరంలో వుండి, వరద జలాల మీద ఆధారపడ్డ ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకోమని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందంటే, నికర జలాలు ప్రయివేటు కంపెనీకి ఇచ్చి, వరద జాలలు వస్తాయో, రావో అనుకునే ప్రాజెక్టు నుంచి ఏ విధంగా నీరు ఇస్తారో మంత్రి గారిని చెప్పవల సిందిగా నేను మీద్వారా కోరుతున్నాను.

చివరిగా నేను చెప్పేదేమిటంటే, ఈ వరద జలాలు కూడా ఎప్పుడొస్తాయి అధ్యక్షా. జలయజ్ఞం ఈరోజు '' మయసభలో మడుగులాగ'' తయారైంది. ఈ జలయజ్ఞం పూర్తి అయితే రాబోయే నీళ్ల ద్వారా ప్రాజెక్టుకు నీళ్లు తీసుకోమని చెప్పి, నికర జలాలను ప్రాజెక్టుకు కేటాయించడం ఏ విధంగా సబబో, ఏ విధంగా ప్రభుత్వం దీన్ని సమర్థించుకుంటుందో మంత్రి గారు ఏమి సమాధానం చెబుతారో చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ కరసాల కన్నబాబు(కాకినాడ రూరల్): అధ్యక్షా, రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌కు ప్రతి యేడాది కూడా నీటి కొరత వుంటే, కొన్ని కోట్ల రూపాయలతో బోర్లు వేసి, విద్యుత్ ఉత్పత్తిని ఆగిపోకుండా చూడాలనే ప్రయత్నం ప్రతి సంవత్సరం ప్రభుత్వం చేస్తోంది. అటువంటప్పుడు, మైలవరం ప్రాజెక్టులో నీళ్లు చాలక, ప్రతి సంవత్సరం బోర్లు వేసుకుని, యేట కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేసి, విద్యుత్ చార్జీలు పెంచైనా సరే, వేసవిలో విద్యుత్ కొరత రాకుండా చూడాలనే ప్రయత్నం ఒక ప్రక్క జరుగుతూ వుంటే, అదే మైలవరం ప్రాజెక్టు నుండి ఒక భారీ పరిశ్రమకు నీరు కేటాయించడమనేది చాలా అన్యాయం. ఎందుకంటే, కేవలం బ్రహ్మిణి స్టీల్స్ కాబట్టే మైలవరం ప్రాజెక్టు నుండి నీళ్లు ఇచ్చారు గానీ, మరొక ఇతర ఏ ప్లాంట్‌కైనా సరే ఈ ప్రభుత్వం మైలవరం ప్రాజెక్టు నుండి నీళ్లు ఇచ్చే సాహసం చేయదు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభలో చప్పట్లు)

అధ్యక్షా, రైతు బాంధవ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం, నీళ్లు ఇవ్వడానికి కావల్సిన ఎలాంటి స్టాండ్ లేదు, ఎలాంటి సర్కమ్‌స్టెన్‌సెస్ లేవు. 365 రోజులు నీళ్లు ఇస్తామని చెప్పడమనేది సిగ్గు చేటు. అదే గోదావరిలో నీళ్లు లేక ఎండిపోయిన ఈ పరిస్థితుల్లో, ఈరోజున రబీ ఆయకట్టును ఎండగట్టి, రైతులు అక్కడ క్కడ వేసుకున్న పంటకు కొద్దిగా నీళ్లు ఇవ్వమని, పంటలు పండించుకుంటామని గగ్గోలు పెడుతున్న రైతుల గోడును పట్టించుకోని ఈ ప్రభుత్వం, కనీసం ఆ విషయాన్ని మాట్లాడనటువంటి ఈ ప్రభుత్వం, మైలవరం నుంచి ఆర్.టి.పి.పి.కి ఎట్లాగ వేసవిలో కూడా నీళ్లు సప్లై చేస్తామని చెప్పే జి.వో. ఇచ్చిందో అంతపట్టని విషయం. తక్షణమే జి.వో.ను ఉపసంహరించుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అదే రైతులకు ఒక విధానం, బ్రహ్మిణి స్టీల్స్‌కు ఒక విధానం. ఇలాంటి ద్వంద వైఖరి అవలంభించే విధానం ప్రభుత్వానికి పనికి రాదు. మీద్వారా ప్రభు త్వాన్ని కోరుతున్నదేమిటంటే, తప్పకుండా, వెంటనే ఇచ్చిన జి.వో.ను ఉపసంహరించుకోవల్సిందిగా కోరుతు న్నాను. ప్రభుత్వం చెప్పే విధానమేమిటంటే, 57 కిలోమీటర్ల దూరం అవతల నుండి వరద నీటిని మీరు తెచ్చు

కొండి, మా దగ్గర వున్న నికర జలాలను మాత్రం బ్రహ్మిణి స్టీల్స్‌కు ఇస్తాం, లేకపోతే రేపొద్దున ఇంకో ప్లాంట్ వాళ్లు పెడితే వాళ్లకు కూడా నీళ్లు ఇస్తామంటే మాత్రం ఎవరు చూస్తూ ఊరుకోరు. ప్రజలు కూడా క్షమించరు. దయ చేసి, ఇప్పటికైనా సరే, ప్రభుత్వం అన్యాయంగా ప్రయివేట్ కంపెనీకి నీళ్లు ఇచ్చే ప్రయత్నాన్ని విత్ డ్రా చేసు కుంటే, ప్రభుత్వానికి గౌరవంగా వుంటుందని మా పార్టీ తరుపున మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు జెన్‌కో అనేది ప్రభుత్వ రంగ సంస్థ. 210 మెగావాట్లు, 610 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేటటువంటి, రెండు యూనిట్లను కూడా అదనంగా విస్తరణ చేయడానికి కావ ల్సిన నీరు కావాలని చెప్పి, వారు కోరినప్పటికి, రైతులతో సమస్యలు వస్తాయని వారు ఆ ప్రయత్నాన్ని రిజెక్టు చేసి నారు. అదే బ్రహ్మిణి స్టీల్స్‌కు నీళ్లు ఇవ్వడమనేది సరైనది కాదు. దీని విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా అర్థ మౌతోంది. ప్రభుత్వ రంగ సంస్థనేమో చిన్న చూపు చూస్తూ, ప్రయివేటు సంస్థకు నీళ్లు ఇచ్చేటటువంటి ఏర్పాటు చేశారనేది స్పష్టంగా అర్థమవుతోంది కాబట్టి ఈ విషయంలో హౌస్ కమిటి వేయండి. వాస్తవవాస్తవాలేమిటో తెలు స్తాయి. ఎందుకంటే, మంత్రిగారు ప్రభుత్వాన్ని సమర్థించుకునేటటువంటి పద్ధతిలో సమాధానం చెబుతున్నారు. అన్యాయం జరిగినటువంటి మాట వాస్తవం. ప్రభుత్వ రంగ సంస్థకు అవసరమైన నీళ్లు ఇవ్వకుండా, ప్రయివేటు సంస్థకు నీళ్లు ఇవ్వడమనేది సరైంది కాదు. అందుకనే ఇది వాస్తవమా, కాదా, అనే విషయాలు బయట పడడా నికిగాను, హౌస్ కమిటీని వేయడం అవసరం. హౌస్ కమిటీ వేస్తే మంచిది. హౌస్ కమిటీ వేయడానికి ముందుకు రావల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గుండ మల్లేష్(బెల్లంపల్లి): అధ్యక్షా, ఇది అత్యంత ముఖ్యమైనటువంటి ప్రశ్న. ముఖ్యమంత్రి గారు సభలో వుంటే చాలా బాగుండేది. మంత్రిగారు చెప్పే సమాధానంలో లోపం లేదు గానీ, ప్రభుత్వ విధానాన్ని సమ ర్థించుకునేటటువంటి దోరణే వారి సమాధానంలో కనబడుతోంది. ఇవాళ రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్‌కు సంబంధించినటువంటి దాన్ని వదలివేసి, ఒక ప్రయివేట్ సంస్థకు, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కోట్ల రూపా యలు కట్టబెట్టేటటువంటి ఈ దురాలోచనతో ప్రజల సంక్షేమాన్ని, రైతుల సంక్షేమాన్ని.................

ఉ.10.20

వదలివేసి ప్రైవేట్ వ్యక్తులకు 400 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం బాధ్యతా రాహిత్యమని నేను మనవి చేస్తావున్నాను అధికారములో వుండే ఒక వ్యక్తికి, అధికారాన్ని నిలువరించే బాధ్యత కలిగినటువంటి ఒక వ్యక్తి ప్రభుత్వ ధనాన్ని కాజేసి తన సొంత పరిశ్రమలకు లాగడం అంటే ఇది ఒక రకంగా భయంకరమైన విషయమని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ(రామగుండం)ః అధ్యక్షా, న్యూ ఇండస్ట్రియల్ పాలసీ వచ్చిన తర్వాత ఇది ప్రభుత్వ రంగ సంస్థ, ఇది ప్రైవేట్ రంగ సంస్థ అనే విచారణ చేయడం చాలా దురదృష్టకరం. మన రాష్ట్రమునకు ప్రభుత్వ రంగ సంస్థ అయినా , ప్రైవేట్ రంగ సంస్థ అయినా ఇండస్ట్రియలైజేషన్ చాలా అవసరం. ఇండస్ట్రియల్ పాలసీలో ఈ రోజు మీరు చూస్తున్నారు. రా మెటీరియల్‌ను మనం విదేశాలకు ఎగుమతి చేస్తున్నాము. తర్వాత స్టీలును మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. ఈ పరిస్థితులలో స్టీల్ ప్రొడక్షన్ మన దేశానికి చాలా అవసరం అనే విషయాన్ని కూడా సభ గుర్తించాలని నేను చెబుతున్నాను. ఇంకొక్క విషయం మా మిత్రులు తెలుసుకోవాలి ఈ రోజు రాయలసీమ thermal power station expansion కంటే coal based

thermal station రావడం చాలా అవసరం అనేది మీరు గుర్తించుకోవాలి. అక్కడ expansion కంటే ఎక్కడైతే కోల్ ప్రొడ్యూస్ అవుతుందో అక్కడ థర్మల్ స్టేషన్స్ పెట్టడమనేది చాలా అవసరమనేది మీరు గుర్తించాలి. ఆ తర్వాత కూడా ప్రతిసారి ప్రభుత్వాలలో వున్నప్పుడు నిర్ణయాలు బరాబర్ జరగుతాయి. ఈ రోజు నేను విన్నాను. ఎ.పి. డైరీ చాలా ప్రాంతాలలో మూతపడింది. హెరిటేజ్ డైరీ పెట్టిన నాడు ఎ.పి. డైరీ మూతపడింది. ఆ విషయాన్ని మీరు ఎందుకు మరచిపోతున్నారు?

MR. SPEAKER: We will leave that. శైలజానాథ్ గారు మాట్లాడండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. ఎస్. శైలజానాథ్(సింగనమల)ః అధ్యక్షా, ఇది చాలా దురదృష్టం. ఈ రోజున మా రాయలసీమ ప్రాంతములో జరగుతున్న కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చర్చకు మ ళ్లించినందుకు నేను చాలా బాధపడుతున్నాను. ఈ రోజున స్పష్టమైన ఆలోచనలు ఎవరికైనా వుండాలి. ముఖ్యంగా ప్రతిపక్ష నాయుడి గారికి స్పష్టమైన ఆలోచన వుంటే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. అసలు మీ ఇండస్ట్రీయల్ పాలసీ ఏదో ఇక్కడ ప్రకటించండి. మీ దగ్గర ఏదో ఒక పాలసీ వుంటే మాట్లాడుకుందాం. బాగా వినండి. రాజశేఖర రెడ్డి గారు బ్రతికి వున్న రోజులలో ఇక్కడ నుండే మాట్లాడినప్పుడు ఆ రోజున బ్రహ్మణి స్టీలు గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. చాలా మంది నెమళ్లను, జలపాతాన్ని చూడడానికి ఆ ప్రాంతానికి పోయి వచ్చారు. గుర్తు తెచ్చుకోమని నేను కోరుతున్నాను. కుకూ,కుకూ రాగాలు, జింకల పరుగులను కూడా మీరు ఆ రోజున చూసి వచ్చారు. ఈ రోజు స్పష్టంగా చెబుతున్నాము రాయలసీమ ప్రాంతములో నీళ్లు లేవు, పరిశ్రములు లేవు, కరెంటు వున్నది. మీరు ఈ రోజున మా గురించి మాట్లాడితే ఎట్లా? రాయలసీమ థర్మల్ ప్రాజెక్ట్‌కు, బ్రహ్మణి స్టీల్స్‌కు కూడా ......

MR. SPEAKER: Take your seat.

డా.ఎస్. శైలజానాథ్ః అధ్యక్షా, మా రాయలసీమ మొత్తానికి అన్యాయం చేసే మాటలు మాట్లాడుతున్నారు. వాళ్లు మా ప్రాంతాన్ని ముంచే విధంగా మాట్లాడుతున్నారు. వాళ్ల కాలంలో మా ప్రాంతం అంతా ఎడారిగా మారిపోయింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

20 వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ. అందరిని గుండెల మీద చేయి వేసుకోమని చెప్పమని చెప్పండి సార్. విశాఖపట్నములో ఉక్కు ఫ్యాక్టరీ రావాలంటే చచ్చిన వాళ్లం సార్ మేము. చంద్రబాబు నాయుడు గారు విశ్వ మానవుడు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఆయనకు ఆ ఫీలింగ్స్ ఏమీ వుండవు. ఆయన మొత్తం ప్రపంచం గురించి మాట్లాడుతారు. మేము మాత్రం రాయలసీమ వాళ్లం రాయలసీమ గురించి మాట్లాడుతున్నాము. రాయలసీమ థర్మల్ ప్రాజెక్ట్‌కు గాని, బ్రహ్మణి స్టీల్స్‌కు గాని నీళ్లు రావల్సిందే, నీళ్లు ఇచ్చే విధంగానే గౌరవ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించమని కోరుతున్నాను. రాజశేఖర రెడ్డి గారు బ్రతికి వున్నప్పుడు ★★* ఈ రోజున మాట్లాడేది.

MR. SPEAKER: It will not go on record.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావుః అధ్యక్షా, ఏమి మట్లాడుతున్నారు?

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

(కాంగ్రెసు పార్టీకి చెందిన కొంత మంది గౌరవ సభ్యులు రాయలసీమ ద్రోహులు డౌన్ డౌన్ అంటూ తమ స్థానాల వద్ద నిల్చొని నినాదాలు చేశారు.)

MR. SPEAKER: Please Sit down. We cannot have discussion based on heated arguments. Your leader is there. Please take your seat. Do not waste time of the House. You are wasting the time of the House. Please take your seats. I will not give you opportunity. Please take your seats. Please take your seats. Please take your seats. Please take your seats. Minister Garu.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, బ్రహ్మిణి స్టీల్స్‌కు నికర జలాలనిస్తున్నట్టుగా, ప్రభుత్వ రంగ సంస్థకు నికర జలాలు రాకుండా చూస్తున్నట్టుగా చెప్పేది ఏదైతే వుందో, అది వాస్తవం కాదు. దయచేసి గౌరవ సభ్యులను ఆ విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. తరువాత ఒక విషయం ఇక్కడ, ''pro rata allocation to Mylavaram System '' అనే దాన్ని నేను చదివినట్లైతే, నీళ్లు లేని దగ్గర నుంచే మీకు నీళ్లు ఇవ్వమని కోరే వాదనకు అర్థం వుండదని నేను చెబుతున్నాను. అదనంగా రెండు టి.ఎం.సి.ల నీటిని మైలవరం నుంచి ఇవ్వమనడానికి, మైలవరానికి ఇక్కడ కేటాయింపులే తక్కువగా వున్నాయనే విషయాన్ని నేను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. 1997-98వ సంవత్సరంలో 2.2 T.M.C., 1998-99వ సంవత్సరంలో 2.2 T.M.C., 1999-2000వ సంవత్సరంలో 2.3 T.M.C., 2000-01వ సంవత్సరంలో 2.2 T.M.C., 2001-02వ సంవత్సరంలో 1.8 T.M.C., అదే విధంగా 2002-03వ సంవత్సరంలో 1.499 టి.ఎం.సి.లు, 2003-04వ సంవత్సరంలో 1.449 T.M.C., 2004-05వ సంవత్సరంలో 1.599 T.M.C., 2005-06వ సంవత్సరంలో 1.432 T.M.C., 2006-07వ సంవత్సరంలో 1.409 T.M.C., 2007-08వ సంవత్సరంలో 1.482 T.M.C., 2008-09వ సంవత్సరంలో 1.359 T.M.C., 2009-10వ సంవత్సరంలో 1.478 T.M.C. ప్రొ రేటా అలకేషన్ ఈ నీళ్లే అయితే, ఇప్పటికే మనం 1.30 T.M.C. వరకు నీటిని సరఫరా చేస్తున్నటువంటి ఈ నేపథ్యంలో, మరో రెండు టి.ఎం.సి.ల నీరును మైలవరం నుంచి ఇచ్చే అవకాశం లేదనే వాస్తవాన్ని దయచేసి ప్రతిపక్షపార్టీ సభ్యులను గుర్తించమని కోరుతున్నాను. రాజకీయాలు వేరు, అవసరాలు వేరు, ప్రాధాన్యతలు వేరు. అందుకనే, రాజకీయాలను, ప్రాధాన్యతలకు, అవసరాలకు జోడించి ప్రభుత్వంపై ఇక్కడ బురదజల్లే ప్రయత్నం చేస్తే నేనేమి చేయలేను దానికి. కానీ, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆర్.టి.పి.పి.కి సంబంధించిన మూడవ, నాలుగవ దశ పనులకు

* Expunged as ordered by the Chair.

శాశ్వత ప్రాతిపదికన ''Reliability is the Criteria '' మాదిరిగా నిర్ణయం చేసే, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద స్వామి రిజర్వాయర్ నుండి నీరు ఇస్తున్న వాస్తవాన్ని గుర్తించమని, ఇందులో ఆందోళనలకు, అనుమానాలకు ఏ మాత్రం ఆస్కారం లేదని గౌరవ సభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను.

ఉ.10.30

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : సార్, మినిస్టరు గారు మైలవరంలో నీళ్ల యొక్క లభ్యత లేద న్నారు. అది గండికోట రాక ముందు. గండికోట వచ్చేక గాలేరు-నగరి నీళ్లు పోతిరెడ్డి పాడు నుంచి వస్తాయి. అప్పుడు అక్కడ కూడా నీళ్ల ఎవైలబిలిటీ వుంది. అది దగ్గరగా వుంది. దాదాపు 15 కిలోమీటర్ల పైపులైను వుంది. అక్కడ ఇవ్వకుండా మీరిచ్చిన జీవోలో ఏం చెప్పారో చూడండి. మెమో నెం.18057, తేది 2-5-2008లో చూడండి - 2 TMC of water during July to October - కేవలం జూలై నుంచి అక్టోబరు 3 నెలలే డ్రా చేసుకోమన్నారు అక్కడ. అది కూడా, when the feeder canal flows from Srisailam Veligodu systems are available. ఇది ఎష్యూర్డు వాటర్ కాదు. నీళ్లు వచ్చేక 3 నెలలు తీసుకోమని చెప్పారు. అదే ఈ బ్రాహ్మణీ స్టీల్సుకిచ్చిన దానిలో చూడండి సార్, M/s. Brahmani Steels from Gandikota reservoir to Mylavaram reservoir to enable the industry to draw water from Mylavaram reservoir foreshore subject to the condition that no water shall be drawn from the storage of Mylavaram reservoir without corresponding release of the water from the Gandikota reservoir on usual terms and conditions. నేను ఒకటే అడుగుతున్నాను. ఇక్కడ నీళ్ల లభ్యత లేదంటున్నారు. అక్కడ నుంచి తీసుకోమంటున్నారు. ఒక పైపులైనుకి 1 టిఎంసికి రూ.165 కోట్లు అవుతుందంటున్నారు. 2 టిఎంసికి రూ. 320 కోట్లు అవుతుంది. మళ్లీ స్టోరేజి రిజర్వాయరు కట్టాలంటే దానికి రూ.200 కోట్లో 300 కోట్లో అవుతుంది. అదనంగా మీరు ప్రభుత్వ సంస్థ మీద భారం పెడుతున్నారు. వాళ్లేమంటున్నారంటే – మీకు తెలుసు. జెఎండి ఉంది. రాయదుర్గం ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి వున్నారు. వారు మాట్లాడుతున్నారు. మాకు నీళ్లే రావని చెప్పి అన్నారు. రాజశేఖర రెడ్డి గారు నీళ్లే రావన్నారు. నీళ్లు లేనిది మేమిక్కడ తీసుకుంటున్నామన్నారు. ఆయనే చెప్పారు, మైలవరానికి నీళ్లు రావు కాబట్టి .. ...

MR. SPEAKER: He is not responsible to the House. The Minister is responsible to the House.

SRI G. MUDDUKRISHNAMA NAIDU: He is the beneficiary of the Brahmani Steels. He has committed in the Assembly.

MR. SPEAKER: Muddukrishnama Naidu garu, you are a senior member. మీరు అడిగినట్లే ప్రశ్నలు ఆయన కూడా అడగవచ్చు. ఆయన చెప్పవచ్చు. How he is answerable to the House? The Minster is answerable to the House.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : గండికోటకు 12 టిఎంసి వాటర్ కెపాసిటీ వుంది. మైలవరం 4 టిఎంసి కలుపుకుంటే 16 టిఎంసి వుంది. మైలవరంలో నీళ్లు లేవని చెబుతున్నారు. గండికోట గాని, మైలవరం గాని మొత్తం 16 టిఎంసి వాటరుంది అక్కడ. అక్కడ నుంచి ఆర్టిపిపికి 2 టిఎంసి ...

మిస్టర్ స్పీకర్ : గండికోట నుంచి మైలవరం నుంచి ఇవ్వమంటారు మీరు. That is what you are asking.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : ఒక బెనిఫిషరీగా వున్న వ్యక్తి ఆయన తరపున మాట్లాడటం, సభలో సమర్థించుకోవడం చేస్తున్నారు.

MR. SPEAKER: What you are saying is not true. What you are saying is not true.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : ఆయనేమంటున్నాడు? ★★* కాబట్టే ఈ ప్రభుత్వం ఇస్తూ వుంది.

MR. SPEAKER: It will not go on record. It will not go on record.

డా. ఎస్. శైలజానాథ్ : సార్. గౌరవ శాసన సభ్యుల గురించి వారు మాట్లాడేరు. ఆ కంపెనీ లాభ నష్టాలతో సంబంధం లేని వ్యక్తి రామచంద్రారెడ్డి గారు. He is not a shareholder or a stake holder. He is employee there. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి సార్ ఇక్కడ.

MR. SPEAKER: He was employee or he is employee?

Dr. S. SAILAJANATH: He was employee.

(Interruptions)

MR. SPEAKER: Please resume your seats. Ramachandra Reddy garu, are you working for them or not? మీరు ఆ కంపెనీతో పని చేస్తున్నారా లేదా ఇపుడు?

శ్రీ కె. రామచంద్రారెడ్డి : చేస్తున్నాను.

(Interruptions)

MR. SPEAKER: One minute. పని చేస్తున్నారా? ఎస్. Then we will leave it there. He will not talk. He will not talk. He is working for them. I am telling. He will not talk if he is working there. That is why, I am saying.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్. కౌల్ అండ్ షక్దర్‌లో ...

MR. SPEKER: No. No. I have already given my ruling. If he is connected with the Company he will not talk. I have already given my ruling.

---

* Expunged as ordered by the Chair.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : ఒక్క నిముషం సార్. నేనిందాకటి నుంచి కూడా మీ దృష్టికి తెద్దా మని ప్రయత్నం చేస్తున్నాను. ఇంతకు ముందు కూడా మేము పాయింటాఫ్ ఆర్డర్ కూడా అడిగాము. కౌల్ అండ్ షక్దర్ రూల్సులో 316 లో "members involvement of pecuniary direct interest matters before the House or House Committee." క్లియర్‌గా వుంది.

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర కుమార్ గారూ, ఒక్క నిముషం. మీ మెంబర్సుకి ఎక్కడెక్కడ ఇంట్రెస్టు ఉందో I don't know. He brought it to my notice and I have asked him. We do not have anything to add. I have given a clear ruling. He will not talk on this subject.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జలాశయం it is already in existence. We have stored water. There is a possibility of supplying water. ఈ వాస్తవాన్ని గుర్తించాలి. బ్రాహ్మణీ స్టీల్సుకి గండికోట పూర్తి అయిన తర్వాత గండికోటకు వచ్చిన నీటిని మైలవరానికి విడు దల చేద్దామనే ప్రభుత్వ ఉత్తర్వులను తప్పు పట్టాల్సిన పని లేదు. ఇది చాలా స్పష్టంగా చెబుతున్నాను. అందుకే ఈ ఎస్‌పివిబిఆర్ నుంచి పైపులైను వెయ్యడం మార్చి నాటికి పూర్తవుతుందని, వెంటనే నీటి సరఫరా జరుగు తుందని, ఒక్క రోజు ఆర్‌టిపిపి కనక నడవకుండా వుంటే రూ. 4 కోట్లు నష్టం వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 2006 తర్వాత 2007లో డిజైన్ చేసి, 2008లో నీళ్లు ఇస్తామని చెప్పిన కార్యక్రమానికి అనుబంధంగా నీళ్లు తీసు కుపోయేదానికి ఆర్‌టిపిపికి జెన్కో వారు చర్యలు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. దీనికి వివాదం గాని, అనుమానం గాని ఏ మాత్రం ఉండే అవకాశం లేదని చెబుతున్నాను అధ్యక్షా. ప్రభుత్వం చాలా స్పష్టంగా రిలయిబిలిటీని దృష్టిలో వుంచుకుని విద్యుదుత్పాదన కోసం శాశ్వత ప్రాతిపదికన నీటిని సరఫరా చేసే చర్యలు తీసుకున్నది గాని ఈ ఆరోపణలకు అర్థం లేదని గుర్తించాలని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Chandra Babu Naidu garu, I think he will conclude. We had enough debate for more than one hour.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా సభ దృష్టికి తెచ్చేది, మంత్రి గారు మైలవరంలో నీళ్లు లేవన్నారు. అది గండికోట లేనప్పుడు సంగతి. గండికోట 12 టిఎంసి, మైలవరం 4 టిఎంసి మొత్తం 16 టిఎంసి నీళ్లున్నాయి అధ్యక్షా. అయితే అధ్యక్షా మీరొకటి ఆలోచించాలి. తేది 2-5-2008న మీరిచ్చిన దానిలో జెన్కోకి జులై – అక్టోబరుల్లో శ్రీశైలం నుంచి వెలుగోడులో నీళ్లున్నపుడే డ్రా చేసుకోవాలనివుంది. అంటే మూడు నెలలే డ్రా చేసుకోవాలి. ఇక్కడ చూస్తే, మైలవరం without the corresponding release of water from Ghandikota reservoir on usual conditions అంటే ఆ నీళ్లు రిలీజు చేసుకోకపోయినా మైలవరంలో వాడుకోవచ్చు. ఆ నీళ్లు వచ్చినా వాడుకోవచ్చు. అంటే గండికోట నుంచి నీళ్లు తీసుకుని ఇక్కడ వాడుకునే అవ కాశం ఉంది. ఇక్కడ మాత్రం 3 నెలల్లోనే వాటర్ తీసుకోవాలి. దానికి ఉండేది కాకుండా 50 కిలో మీటర్ల దూరం నుంచి ఆర్‌టిపిపి తీసుకోవాలి. దానికి పైపులైన్‌కి, స్టోరేజికి రూ.400 కోట్లు కావాలి. ఇంత క్లియర్‌కట్ కేసులో కూడా మీ దృష్టికి తేవాలని ప్రయత్నం చేశాము. మీరు కూడా ఒప్పుకున్నారు. డైరెక్టరుగా వుండే వ్యక్తి వచ్చి సమర్థించుకోవడం చాలా తప్పు. అది కూడా వచ్చారు.

MR. SPEAKER: Do not go into the subject.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : దానికి హౌస్ వంతలు పాడుతున్నారు. నేను ఒకటే అడుగుతు న్నాను.

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

MR. SPEAKER: Do not go into the subject.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఓకే. ఈ రోజు ఇదే గవర్నమెంటు ఓబులాపురంలో జరి గింది★★* అని కాన్సిలేషన్ ఇచ్చారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచ్చారు. అది ★★ అని తెలిసేక కాన్సిల్ చేశాక ఇక్కడ నీళ్ల దుర్వినియోగం జరిగింది. రాయలసీమ, తెలంగాణా, ఆంధ్ర ...

మిస్టర్ స్పీకర్ : బాబు గారూ, What are you talking? What are you doing?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వారు సమర్థించుకున్నారు కాబట్టి చెబుతున్నాను.

MR. SPEAKER: It is water to Rayalaseema. Confine to that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఎందుకు చెప్పానంటే అధ్యక్షా, ఈ రోజేదో పెద్ద ఇండస్ట్రీ వస్తోంది, ఎక్కడ నుంచో డబ్బులు తెచ్చారు, వాళ్లొచ్చి ఇన్వెస్టుమెంటు పెడుతున్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంటు కోసం మనం పోరాడేము అని చెప్పే ఈ నాయకులు ★★ * చేశారని ఈ ప్రభుత్వమే కాన్సిల్ చేశారధ్యక్షా.

ఉ.10.40

MR.SPEAKER:- **The word mining will not go on record**. Yes Minister Garu. Please sit down. We have lot of complications in that. If you have to discuss that please give a separate notice, then we will discuss it.

(టి.డి.పి సభ్యులందరు వారి సీట్ల దగ్గర నిలబడి మైకు కట్ చేయవద్దని కోరసాగారు)

డా. నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు):(మైకు లేకుండా) అధ్యక్షా, లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడుతుంటే అడ్డుపడటం మంచి పద్దతి కాదు.

MR.SPEAKER: Please sit down. I have not cut the mike. He does not need your protection. He has got an authority in this House and I will give him all the opportunities.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, RTPP is Public Undertaking, ప్రభుత్వరంగ సంస్థ, బ్రహ్మిణి ప్రైవేట్ స్టీల్ ఫ్యాక్టరీ. ఈరోజు ఒక ప్రైవేట్ ఫ్యాక్టరీకి అష్యూర్డ్ వాటర్‌నిచ్చి, గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌కు మాత్రం సీజనల్‌గా వచ్చే ఫ్లడ్ వాటర్‌నిచ్చి అది కూడా 400 కోట్ల రూపాయల భారం ప్రజల మీద వేయడం

* Expunged as ordered by the Chair.
* Expunged as ordered by the Chair.

కరెక్ట్ కాదు. దీనివల్ల, భారం నేరుగా కన్స్యూమర్స్ ఎవరైతే ఉన్నారో వారు రైతులు గాని వినియోగదారులు గాని వారికి భారం పడుతుంది. మేం మీ ద్వారా అడిగేదేమంటే సంబంధిత జి.ఓను క్యాన్సిల్ చేసి అక్కడి నీళ్లను RTPP కి నేరుగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. ఇంత ముఖ్యమైన విషయం మాట్లాడుతుంటే మధ్యలో ముఖ్యమంత్రి గారు లేచి వెళ్లడం మంచిది కాదు. We are very clear that we are demanding that C.M has to come here and he has to answer for this.

MR.SPEAKER: Mr.Babu Garu two Houses are going on here. Council is going on and Assembly is also going on. It is not only Assembly here. If he has gone to somewhere else it is different. Government is a collective responsibility and any Minister can talk and represent on behalf of all. Now, Minister Garu.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, నేను పదే పదే సభ్యులను కోరేదేమంటే రాజకీయాల జోక్యం లేకుండా ఆలోచించమని కోరుతున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు ప్రస్తావించిన అంశం గురించి జి.ఓలో చాలా స్పష్టంగా వుంది.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు(మైకు లేకుండా)ః అధ్యక్షా, మినిస్టర్ గారు చెప్పిందే చెబుతున్నారు.

MR.SPEAKER: Minister Garu one minute. You don't want the answer. మీరు అడిగిందే అడుగుతున్నారు, మినిస్టర్ గారు చెప్పిందే చెబుతున్నారు. If you don't want the answer, we can go on to the next question. We cannot help it. Please sit down. You can have lot of discussions in different forms. We are in Question Hour. We have already taken more than one hour. Because of the importance of the subject, we have discussed it so long. So, let the Minister conclude and if there is anything else left, you come in some other form. Yes, Minister Garu.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ వాటర్ గురించి అడిగారు. దీనికి సంబంధించిన జి.ఓలో చాలా స్పష్టంగా చెప్పాము.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు(మైకు లేకుండా)ః అధ్యక్షా, మినిస్టర్ గారు చెప్పిందే చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు అడిగిందే అడుగుతున్నారు, మినిస్టర్ గారు చెప్పిందే చెబుతున్నారు. నన్నేం చేయమంటారు చెప్పండి.

SRI PONNALA LAXMAIAH: Sir, let me read out. It says that "Release of 2 TMC of water allocated to Steel from Gandikota Reservoir to Mylavaraam Reservoir, subject to the condition", Sir please make note of it, "subject to the condition that no water shall be drawn from the storage of Mylavaram reservoir without the corresponding release of water from Gandikota Reservoir". ఇది చాలా స్పష్టంగా వుంది. గండికోట రిజర్వాయర్ నిర్మాణంలో వున్నది. ఇప్పటికి యింకా అందులోనీటిని నిలువ చేసే పరిస్థితులు లేవు. Upstream packages forest clearance రావలసి వుంది. ఆర్ అండ్ ఆర్ ఇరవై గ్రామాలకు పునరావాసం కల్పించవలసి వున్నది. రైల్వే

క్రాసింగు, రైల్వే వర్క్స్ 200 కోట్ల రూపాయలని పూర్తి చేయాల్సి వున్నది. ఇంకా పూర్తి కాని ప్రాజెక్టు నుంచి నీళ్లను ఇవ్వమని చెప్పే వితండవాదం నాకు అర్థం కావడం లేదు. కాని, SPBVR నుంచి ఇప్పటికే అయిదు సంవత్సరాల నుంచి నీటిని నిల్వ చేస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని RTPP కి ఈ సంవత్సరం పైప్‌లైన్ పూర్తయ్యే దశలోపల విద్యుదుత్పాదనకు ఈ సంవత్సరం నుంచే మార్చి, ఏప్రిల్ నెలలలో అవకాశం వున్న నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకునే నీటిని ఇచ్చామన్న సంగతి సభ్యులు గుర్తుంచుకోవాలి. ప్రతిపక్ష నాయకులు గారు జి.ఓను క్యాన్సిల్ చేయమంటే పుట్టని బిడ్డకు పేరు పెట్టమంటున్నారు.

(అధికార పక్ష సభ్యులు షేమ్ షేమ్ అనసాగారు )

MR.SPEAKER: Leader of Opposition last chance. You will conclude here because it is an important issue.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, అదే జి.ఓలోని పారా నెం. 2 ను మంత్రిగారిని చదవమనండి. Para No.2 says that " M/s.Brahmini Industries Limited in the reference 3rd read above have represented to the Chief Engineer (projects) Cuddaph, that for drawing of water without any interruption throughout year, an intake well is to be constructed in the back waters of Mylavaram Reservoir instead of Gandikota Reservoir and requested him to accord permission accordingly" అని చెబుతూ చివర్లో ఏం రాశారంటే గండికోట నుంచి నీళ్లు రాకపోయినా వాడుకోవడానికి మైలవరంలో అథారిటీ ఉండే విధంగా జి.ఓ పర్మిట్ చేసింది. నేను కూడా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశానన్నది మీరు గుర్తు పెట్టుకోవాలి. రెండు జి.ఓలను మీరు ఇంటర్‌ప్రెట్ చేసి జడ్జిమెంట్ ఇవ్వండి నేను ఒప్పుకుంటాను. ఇది గవర్నమెంట్ చేసింది కనుక కరెక్ట్ అని మీరు జడ్జిమెంట్ ఇవ్వండి నేను గమ్మున కూర్చోకపోతే అడగండి. You give the judgment.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నేను క్యాటగారికల్‌గా ఈ హౌస్‌లో subject to condition అనే మాటను చెబుతూ చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నాము. దీనికి అనుగుణంగా ఏ చర్యలైనా తీసుకుంటాము. అదే విధంగా RTPP వారు మరొక రిప్రజెంటేషన్‌ను ప్రభుత్వానికి ఇచ్చారు. అది పరిశీలనలో వుందన్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: It is not correct. Please take your seats. Minister Garu, my request is that they have got lot of concern about it. It is an important subject. ప్రతిపక్ష సభ్యులు చెప్పిందంతా దృష్టిలో పెట్టుకుని please re-consider the whole issue, that is my request. O.K. Thank you.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, మీ ఆదేశాలను శిరసా వహిస్తాము.

(Repeated Interruptions from TDP benches)

MR. SPEAKER : Kindly resume your seats. It is not proper. This is not the way. Kindly resume your seats.

(Interruptions continued)

The House is adjourned for 15 minutes.

**(The House then adjourned at 10-48 AM for 15 minutes)**

ఉ.11.20

(The House re-assembled at 11.25 a.m. with the Hon'ble Speaker in the Chair)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

**ప్రశ్న నెం.102(1413)(కొనసాగింపు)**

("ప్రజలను తప్పు ద్రోవ పట్టించిన మంత్రి రాజీనామా చేయాలి" " సభలోకి ముఖ్యమంత్రి గారు వెంటనే రావాలి'' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

(అంతరాయం)

MR.SPEAKER: Please take your seats.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో లేచి నిలబడి ''ముఖ్యమంత్రి గారు సభలోకి వెంటనే రావాలి'' అంటూ నినాదాలు చేశారు.)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : అధ్యక్షా, ప్రభుత్వ పరంగా సరైన సమాధానం రాలేదు.

(అంతరాయం)

("ప్రజలను తప్పు ద్రోవ పట్టించిన మంత్రిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి'' అంటూ నినాదాలు చేశారు.)

(అంతరాయం)

MR.SPEAKER: Please take your seats. You do not want to run the House. It is not the way. ఈ ప్రశ్నపై గంటన్నర పాటు చర్చించాము. మంత్రిగారు కావాల్సినన్ని అంశాలకు సమాధానం చెప్పారు. Please take your seats.

(అంతరాయం)

You are not serious about the business of the House. You are not serious about the Debates. You are disturbing the House. I am sorry. Please take your seats.

(''రావాలి ... రావాలి... ముఖ్యమంత్రి గారు సభలోకి రావాలి'' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

Please take your seats. సభ అన్ని అంశాలపై చర్చించడానికి ఉందే కానీ గొడవ చేయడానికి కాదు. This is not the way we can run the House. Please take your seats. You are not interested in running this House. You are not cooperating with the Chair.

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : రూ.600 కోట్ల ప్రజాధానానికి సంబంధించిన అంశం ఇది. ముఖ్యమంత్రి గార్ని వెంటనే సభలోకి రమ్మనండి.

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

MR.SPEAKER (seeing towards the Ruling Party Members): At least, you cooperate with me. Please resume your seats. This is not the way we can function. You are disturbing the proceedings of the House. Disturbing the House in any condition is not correct. Disturbing the proceedings of the House in any condition is not correct.

(INTERRUPTIONS FROM THE MEMBERS, TELUGU DESAM PARTY)

Please resume your seats. Your leader wants to react. Let him react. After resuming your seats, if your leader wants to react, let him react. Yes, now please resume your seats.

ఉ.11.30

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి "రావాలి రావాలి...... ముఖ్యమంత్రి గారు రావాలి" అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: You are wasting the valuable time of the House. You are the main Opposition Party and this is not the way you should react. హౌస్ ఉన్నది చర్చలు జరపటానికి..... మీరు ఈ విధంగా చేస్తే no one can help it. You have a responsibility as an Opposition Party. This is not correct.

(INTERRUPTIONS)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు(మైకు లేకుండా) : మేమేమంటున్నాము సార్..... ముఖ్యమంత్రి గార్ని రమ్మంటున్నాం.......

MR.SPEAKER: Except debates, nothing is allowed in this House. Whatever you want to do, do it outside the House. హౌస్‌ను డిబేట్స్ కోసం తప్ప వేరే వాటి కోసం ఎవరూ ఉపయోగించుకోకూడదు...... I am sorry. You are disturbing the proceedings of the House. This is not the way we should run the House.

(INTERRUPTIONS)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(మైకు లేకుండా ): 600 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన మంత్రి వెంటనే రాజీనామా చేయాలి.....

మిస్టర్ స్పీకర్: మీరు కూడా అదే చేస్తున్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. You are wasting the public money. You are not allowing the Minister to answer. You claim to be a longstanding party. This is not the way you should behave. Except Debates nothing is allowed. You cannot go on doing like this. Whatever you want to do, do it outside the House but not in the House. No one has got the licence to disturb the House.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP CONTINUED)

I request the Opposition Floor Leaders to talk among themselves and come back to me. We cannot run the House like this. If you are serious about running the House, you cannot behave like this.

(MEMBERS BELONGING TO TDP DISPLAYED THE PLACARDS: “STATE IS FOR SALE” AND INTERRUPTIONS FURTHER CONTINUED)

The House is adjourned for fifteen minutes.

(Then the House adjourned at 11.33 a.m.)

మ.12.40

(After the break, the House re-assembled at 12.47 p.m. with Hon'ble Speaker in the Chair)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

**ప్రశ్న నెం.102(1413)(కొనసాగింపు)**

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : (మైకు లేదు) సార్, మంత్రిగారు గానీ ముఖ్యమంత్రిగారు గానీ సభలో లేరు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: (మైకు లేదు): సార్, సియం గారు లేరు, హౌస్‌లోకి రమ్మని రిక్వెస్ట్ చేశాం . ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ కాబట్టి ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుంటుందని చెప్పాం .

(ఇంతలో భారీ నీటిపారుదల శాఖా మంత్రి మరియు ముఖ్యమంత్రి సభలోకి వచ్చారు. )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను చాలా కేటగారికల్‌గా-ఈ విషయాలను చెప్పాను. జీ.ఓ. గురించి కొన్ని అపోహలు ఉన్నప్పటికీ, వారు దేనినైతే ప్రస్తావించారో దానిపై చాలా స్పష్టంగా చెప్పాను. ఇది subject to condition of the operative portion of G.O.No.84, dt. 9-5-2008, in item No.4 అన్న తర్వాత, మిగతా descriptions తర్వాత operative portion ఏముందంటే “2 tmc of water

allotted to M/s.Brahmani Steels from Gandikota Reservoir to Mylavaram Reservoir to enable the industry to draw water from Mylavaram Reservoir foreshore subject to the condition that no water shall be drawn from the storage of Mylavaram Reservoir without the corresponding release of water from Gandikota Reservoir on usual terms and conditions" అని చాలా స్పష్టంగా చెప్పాం. అదే విధంగా ఆర్‌టిపిపి కి సంబంధించి, ఈ మార్చి, ఏప్రిల్ లోపల దాని నీటి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, 2007 లో నిర్ణ యం తీసుకుని 90 శాతం పైప్‌లైను పూర్తి చేయడం జరిగింది. ఏప్రిల్ నుంచి నీటి సరఫరా జరిగే అవకాశం తప్పనిసరిగా వుంది. ఆర్‌టిపిపి లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగాలంటే ఈ నీరు డ్రా చేసుకోవడం అవసరం . ఇప్పటికీ గండికోట పూర్తి కాలేదు. గండికోటలో నీరు నిల్వ ఉంచడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. అందుకే యస్‌పివిబిబిఆర్ నుంచి నీరును కేటాయించడం, అది కూడా తెలుగుగంగ స్కీములో ఉన్నటువంటిది, నికర జలాలు, వరద జలాల సమస్యల జోలికి పోకుండా ఆర్‌టిపిపి కు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ఆ నీటిని కేటాయించిన వాస్తవాన్ని గుర్తించాలి. ఇందులోఎవరికీ అనుమానాలు ఉండవలసిన అవసరం లేదని స్పష్టంగా చెబుతున్నాను.

మ.12.50

అందులో ఎవరికీ అనుమానాలు ఉండవలసిన అవసరం లేదని స్పష్టంగా చెబుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ముఖ్యమంత్రిగారికి కొంత బ్రీఫింగ్ ఇచ్చి ఉంటారని అనుకుంటున్నాను. దీనికి సంబంధించి ఒక జిఓ, ఒక మెమో ఇచ్చారు. జిఓ నెం .84 .

MR.SPEAKER: Minister and the Chief Minister have spoken to each other.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ముఖ్యమంత్రిగారు ధరోగా బ్రీఫింగ్ తీసుకొని వచ్చి ఉంటే బాగుంటుంది. మంత్రిగారు మరల అదే మాట్లాడతారు. నేను దానిని విభేదిస్తున్నాను. మొట్టమొదట బ్రహ్మణి స్టీల్సుకు గండికోటలో ఇచ్చారు. అక్కడి నుండి నీళ్లు తీసుకోవాలంటే ఖర్చు ఎక్కువ అవుతుందని ఆ డబ్బులు తగ్గించుకోవడం కోసం ఆ జిఓను క్యాన్సిల్ చేసి మరల మైలవరంలో ఇచ్చారు. అదే గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ఆర్‌టిపిపి వారికి గోడ పక్కనే ఉంది, ఆ నీళ్లు తీసుకోవచ్చు. కాని వీళ్లకు 50 కి.మీ.ల దూరంలో బ్రహ్మసాగర్‌లో ఇచ్చారు. వారందరూ పదే పదే చెబుతున్నారు. అక్కడ నీళ్లు లేవు కాబట్టి నీళ్లు ఉండే దగ్గర ఆర్‌టిపిపికి ఇచ్చారు. ఇది వాస్తవము కాదు. వాస్తవ విరుద్ధము, అవాస్తవము. ఇది కరెక్ట్ కాదు. మీరు హైడ్ చేస్తున్నారు. ఈ రోజు కూడా మైలవరంలో నీళ్లు ఉన్నాయి. మైలవరం ప్రాజెక్టు చూస్తే ప్రాజెక్టులో ప్రాజెక్టు అది. మీరు వారికి చెప్పండి అధ్యక్షా.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

మాకు అబ్జక్షన్ లేదు, వారిని మాట్లాడమనండి. సబ్జక్ట్ తెలిస్తే చెప్పమనండి. మైలవరం ప్రాజెక్టు చూస్తే ప్రాజెక్టులో ప్రాజెక్టు. నాలుగైదు టిఎమ్‌సిల నీరు అయితే స్పిల్ ఓవర్ అయితే నీళ్లన్నీ గండికోటకు వెళతాయి. అదేమాదిరిగా గండికోట నుండి మైలవరానికి వస్తాయి. ఎందుకంటే, అక్కడ ఇచ్చిన తరువాత క్యాన్సిల్ చేసి ఏడెనిమిది రోజుల తరువాత తే.28.5.2008న ఇక్కడ ఇచ్చారు. ఆర్‌టిపిపి మాత్రం వారి రెక్వెస్ట్‌ను రిజెక్ట్ చేస్తూ

బ్రహ్మసాగర్ నుండి వాడుకోమంటారు. అదీ ఎప్పటి నీళ్లు? జూలై, అక్టోబర్‌లో నీళ్లు తీసుకోమన్నారు. ఫ్లడ్ వాటర్ నీళ్లు వచ్చినప్పుడే తీసుకోవాలి. రూ.165 కోట్లు ఖర్చు అవుతుందని మీరు చెప్పారు. అంతే కాకుండా సంవత్సరం అంతా నీళ్లు కావాలంటే రిజర్వాయర్సు కావాలి. మరల ఒక రిజర్వాయర్ కట్టారు. అదే ప్రక్కన ఉన్న మైలవరం నుండి నీళ్లు తీసుకుంటే రిజర్వాయర్ అవసరం లేదు. అక్కడ నుండి డైరెక్ట్‌గా తీసుకోవచ్చు. అక్కడ నుండి వారికి రు.165కోట్లు ఖర్చు కాదు. ఇప్పుడే నీరు తీసుకుంటున్నారు. ఆ విధంగా ఉన్నప్పుడు మరల మరల మంత్రిగారు మిస్‌లీడ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు ప్రయివేటు సంస్థలకు లాభం చేయడం కోసం, బ్రహ్మణీ స్టీల్స్‌కు లాభం చేయడం కోసం ఈ విధంగా చేస్తున్నారు. రూ.165 కోట్లు డబ్బు ఖర్చు చేసేది ఒక టిఎమ్‌సి నీటికోసమా, రెండు టిఎమ్‌సిల నీటి కోసమా? ఒక టిఎమ్‌సికి ఖర్చు రూ.165 కోట్లు అయితే రెండు టిఎమ్‌సిలకు రూ.330 కోట్లు ఖర్చు అవుతుంది. పైప్‌లైన్‌కు మాత్రమే ఖర్చు అవుతుంది. అక్కడ నుండి రిజర్వాయర్‌కు రూ.100కోట్లు లేక రూ.200కోట్లు ఖర్చు అవుతుంది. ఈ నాలుగైదు వందల కోట్ల రూపాయలు ఎవరి మీద వేయాలని చూస్తున్నారు. రైతులపై, వినియోగదారులపై వేయాలి. ఇదే జెన్‌కోకు ఖర్చు పెట్టవచ్చు కదా. ఒక ప్రయివేటు ఆర్గనైజేషన్ బ్రాహ్మణీ స్టీల్ మీద ఉండే అభిమానం, ప్రేమ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ పైన లేదు. ముఖ్యమంత్రిగారు రెండు జిఒలు చదివి వారు ఏమి యాక్షన్ తీసుకుంటారో చెప్పమని కోరుతున్నాను. మంత్రిగారు సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు. అది కరెక్ట్ కాదు. ఇప్పటికైనా ఆ జిఒ క్యాన్సిల్ చేసి ఆర్‌టిపిపికి అక్కడి నుండి నీళ్లు ఇచ్చే విధంగా చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

డా.కె.రోశయ్యః ఇలాంటివి ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు మాట్లాడుకొని పరిష్కారం చేయడానికి ఈ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. అక్రాస్ ది టేబుల్ అన్నీ డిసైడ్ అవుతాయని మనం సమయాన్ని వృ థా చేసుకోకుండా ఉంటే బాగుంటుంది. రెండు జిఒలు ఉన్నాయని, వాటిలో యాంబిగ్విటీ ఉందని వారి భావన. నేను అర్థం చేసుకున్నంత వరకు చెబుతాను. ఆర్‌టిపిపికి ప్రియారిటీ ఉండాలి. అదే విధంగా వీలుంటే ప్రయివేటు ఇండస్ట్రీస్‌కు, ఇండస్ట్రియల్ గ్రోత్‌కు ఉపయోగించడానికి ఇవ్వవచ్చు. ఈ మాట ప్రకారం ఒక జిఒ ఉంది. దానిలో క్లారిటీ కావాలంటే we have no objection to write again stating the stand of the Government. ఆర్‌టిపిపికి ముందు ప్రియారిటీ ఉంటుంది. సర్‌ప్లస్ ఉంటే వారికి పోను వీరికి ఇవ్వడానికి అభ్యంతరం లేదు.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

MR.SPEAKER: I think it is conclusion. I think it is enough. We will leave it here. It is conclusive and there is no ambiguity. What else do you want?

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ముఖ్యమంత్రిగారు ఒకే రిజర్వాయర్‌లో నీరు ఉన్నట్టు అభిప్రాయ పడ్డారు. అది కాదు ఇక్కడ ఇష్యూ. మైలవరం రిజర్వాయర్‌లో నీళ్లు ఆర్‌టిపిపికి అడిగారు. మైలవరంలో నీళ్లు ఆర్‌టిపిపికి ఇవ్వకుండా నీళ్ల అప్లికేషన్ రిజెక్ట్ చేసి, 800 మెగావాట్సు పవర్ జనరేషన్ వస్తూంటే, దానిని రిజెక్ట్ చేసి వాళ్లను 50 కి.మీ. పొమ్మని అన్నారు. మీరిచ్చిన లెటర్ ప్రకారం రూ.165కోట్లు అదనంగా భారం పడింది.

మిస్టర్ స్పీకర్ః సి.ఎమ్.గారు క్లారిఫై చేశారు. ఎందుకు యాంబిగ్విటీ? దీనికంటే ఇంకా ఏమి కావాలి? క్లియర్‌గా క్లారిఫై చేశారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః క్లారిఫికేషన్‌కే వచ్చారు. మా సబ్జక్ట్ కాకుండా మాట్లాడామా?

మిస్టర్ స్పీకర్ః ఎవరు చెప్పారు? మీ అంతట మీరే ఇమాజినేషన్ చేసుకుంటే ఎలా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ఇక్కడి ప్రియారిటీ కాదు. జిఓలు ఇష్యూ చేశారు. ముఖ్యమంత్రిగారు తప్పు అనడం లేదు. ప్రియారిటీ ఇస్తామన్నారు. అక్కడ తప్పు జరిగింది. ఆ విషయం చెబుతున్నాను. రూ.165 కోట్లు ఖర్చు పెట్టారు. 90 శాతం పని అయింది. ఆ డబ్బులు ఎవరు ఇస్తారు? That is what I am asking. దానికి సమాధానం చెప్పాలి. ఈ రోజు గవర్నమెంట్ చేసిన తప్పు వల్ల , ప్రయివేటు వ్యక్తులకు కొమ్ముకాస్తూ ఇప్పటికే రూ.165కోట్లు ఖర్చు పెట్టారు. దీని గురించి క్లారిఫై చేయండి.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః పోతులూరి వీరబ్రహ్మంగారి రిజర్వాయర్ నుండి నీళ్లు ఇవ్వడాన్ని చంద్రబాబుగారు తప్పు పడుతున్నారు. మార్చి, ఏప్రిల్‌లో నీళ్లు ఇచ్చే అవకాశం పూర్తి చేయగలిగాము. రెండు సంవత్సరాలలో మైలవరం నుండి గండికోటకు నీళ్లు వచ్చేంత వరకు ఆర్‌టిపిపిని అడ్డుకుంటూ ఉండమనా మీ ఉద్దేశ్యము? నేను అనుకోవడం లేదు. చెప్పనివ్వండి.

(టిడిపి పార్టీ నుండి అంతరాయం)

ఏమయ్యా ఏమి మాట్లాడుతావు? ప్రభుత్వం ఎటువంటి పొరపాటు చేయలేదని చెబుతున్నాను.

(అంతరాయం)

నేను పదేపదే చాలా స్పష్టంగా చెప్పాను. మైలవరంలో నీటిలభ్యత లేదు. ఇప్పటికే 40వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిని గుర్తించమని నాయకులను కోరుతున్నాను. టిబిపి హెచ్ఎల్‌సికి సంబంధించి 4 టిఎమ్‌సిలు కేటాయింపు ఉన్నప్పటికీ ఏనాడు మైలవరానికి 4 టిఎమ్‌సిల వాటర్ రాలేదని గుర్తించమని కోరుతున్నాను. ఏదో రాజకీయం చేసి బురద చల్లుదామని అనుకుంటే ఎలా? పూర్తిగా చెప్పనివ్వండి.

(టిడిపి సభ్యుల నుండి, కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః బ్రాహ్మణికి ఎలా ఇచ్చారు? స్టీల్ ప్లాంట్‌కి ఎలా ఇచ్చారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఇటువంటి సమయంలో మైలవరం నుండి నీటిలభ్యత, గండికోట పూర్తి చేసిన తరువాత వస్తుందనే విషయాన్ని మరచిపోతున్నారు. గండికోట ఇంకా పూర్తికాలేదు. గండికోటకు నీళ్లు రాలేదు. ఇంకా ఫారెస్ట్ క్లియరెన్స్, పునరావాస కార్యక్రమాలు, రైల్వేట్రాక్ పునర్నిర్మాణం పూర్తి కాలేదు కాబట్టి గండికోటలో నీళ్లు నిల్వచేసే పరిస్థితులు లేవన్న విషయాన్ని గుర్తించమని సవినయంగా ప్రార్థిస్తున్నాను. ఆర్‌టిపిపికి ఈ సంవత్సరమే ఉత్పత్తిలో అంతరాయం లేకుండా నీటిసరఫరా కొనసాగించడానికి బ్రహ్మంగారి

రిజర్వాయర్ నుండి నీటిని తీసుకునే విషయంలో రెండు సంవత్సరాల క్రిందనే తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా వచ్చే నెలలో నీటిసరఫరా కావించబడుతుంది.

మ 1.00

విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం లేకుండా వుంటుంది. దీనిని రాజకీయం చెయ్యవద్దని, ప్రధమ ప్రాధాన్యత విద్యుత్ ఉత్పత్తికే ఇస్తున్నామనే విషయాన్ని నేను తెలియజేసుకుంటున్నాను. ఈ విషయంలో నికర జలాలా, వరద జలాలా అనే విషయం మీకందరికీ తెలుసు.

( అంతరాయం )

MR. SPEAKER : Q.No.110(1390) is postponed. The remaining questions are deemed to have been answered (అనుబంధం).

## 344వ నియమము క్రింద సభదృష్టికి తేబడిన అంశాలు(వాయిదావేయబడినవి)

MR. SPEAKER : The matters Under Rule 344 are postponed.

Now, general discussion on budget. I think we have had enough. Please resume your seats.

రెండున్నరా, మూడు గంటలు మాట్లాడాము ఈ సబ్జెక్ట్ పైన. సియంగారు క్లారిటీ ఇచ్చారు. Please take your seat. కూర్చోండి, మీరు ముందర కూర్చోండి. Please take your seat.

( ఒక్క నిమిషం మైకు ఇవ్వమంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేయసాగారు )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

**ప్రశ్న నెం.102(1413)(కొనసాగింపు)**

మిస్టర్ స్పీకర్ ః ఇంకేమీ చెప్పేది లేదు, అంతా అయిపోయింది. The subject is closed. We had enough. We cannot have any more. I have given lot of time. I request you to kindly resume your seats. General discussion on budget Chandrasekhar Reddy garu. If you do not want to go, then I will go to the next.......

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులచే అంతరాయం )

You do not want the House to run. చాలా డిస్కషన్ చేశారు. Please resume your seats. Do you want to protest? The subject is closed.

( అంతరాయం )

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి) : ఒక్క నిమిషం మైకు ఇవ్వండి.

MR. SPEAKER : You do not want the House to run.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ప్రభుత్వం దానిని దుర్వినియోగం చేసి ఈ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : చాలా లాంగ్ రోప్ ఇచ్చామండీ, చాలా డిస్కషన్ జరిగింది. క్వొశ్చన్ అవర్‌లో this is unfortunate. You do not want to take up the business of the House. చాలా డిస్కషన్ చేశాము, చాలా లోతుగా డిస్కషన్ చేశాము. మిమ్మలను అందరినీ పిలిపించి మాట్లాడాము. మీరు కోరిన విధంగానే ముఖ్యమంత్రి గారు కూడా స్పందించారు. Again లోపలకు వచ్చి ఒకటి మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు స్పందించారు. Why did you turn? మీరు మాట్లాడండి మల్లేష్ గారు. You are the person who gave suggestion.

(అంతరాయం )

శ్రీ గుండ మల్లేష్ : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ సభలో స్వయంగా పాల్గొన్నారు. వారికి దీనికి సంబంధించిన పూర్వాపరాలు తెలియవని మేము భావించడం లేదు. ప్రధానంగా ఈ జీవో ఇవ్వడమే ఒక వివాదాస్పదమైన సమస్యగా వుంది. దీనిని తమరు కూడా గుర్తించారు.

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడేది నాకు attribute చెయ్యవద్దండి దయచేసి. మీ అందరి కన్‌సర్న్ తీసుకొని మినిష్టరును రివ్యూ చేయమని చెప్పాము. ఇంతమంది కన్‌సర్న్ చెప్పారు కాబట్టి Please review the issue అని చెప్పాను. I have not said anything జీవో పొరపాటు, జీవో కరెక్ట్ అని అదేమీ చెప్పలేదు. ఇంతమంది కన్‌సర్న్ చూపిస్తున్నారు. కాబట్టి మీరు దయచేసి ఒకసారి రివ్యూ చేయండని చెప్పాను. Yes, Mallesh garu.

శ్రీ గుండ మల్లేష్: చాలా బాగా చెప్పారు సార్. ముఖ్యమంత్రి గారికి విషయం అంతా తెలుసు. దానిని పునరాలోచించి రీకన్‌సిడర్ చేసేటటువంటి మాదిరిగా అవసరమయితే ఆ జీవోను abeyance పెట్టి అయినా సరే శాసన సభా కార్యక్రమాలను నడపవలసిన అవసరం వున్నది. ఆ రకంగా వృధా అయిపోతుంది. గవర్నమెంటుకు నష్టం. ప్రతిపక్షాలు కూడా ఎంతో బాధగా చెప్పవలసిన అవసరం వుంది. ఈ విధంగా చెయ్యడం మంచిది కాదు. అవసరమయితే abeyance పెట్టి సభా కార్యక్రమాలను నడపండి.

శ్రీ కురసాల కన్నబాబు : మైలవరంపై ఇప్పుడు చాలా సీరియస్‌గా డిస్కషన్ జరిగింది. దీనిలో ముఖ్యమంత్రి గారు రెండు విషయాలు క్లారిఫై చెయ్యవలసిందిగా నేను ఆయన దృష్టికి తీసుకుపోతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు ఇంక క్లారిఫికేషన్ ఏమీ లేదు. . You did not come to me. నా ఛాంబర్‌లో ఏమైందో చిరంజీవి గారు రెస్పాండ్ కావడం లేదు.

శ్రీ కురసాల కన్నబాబు ః రిజర్వాయరుకు అడ్డంగా ఒక ప్రైవేటు కంపెనీ రోడ్డు నిర్మించింది. దానికి సంబంధించి ఒక అధికారిని సస్పెండ్ చేశామని చెప్పారు. కానీ ఏలాంటి పర్మిషన్ లేకుండా ఒక రోడ్డు నిర్మిస్తే .....

MR. SPEAKER : That is not the subject here.

శ్రీ కురసాల కన్నబాబు ః దాని మీద క్రిమినల్ కేసు పెట్టవలసిన అవసరముంది. దానికి సంబంధించి కూడా చెప్పలేదు. దయచేసి ఆ విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతున్నాను. దయచేసి తప్పకుండా దానిని దృష్టిలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః సర్, మీ దగ్గర అన్ని ఫ్లోర్ లీడర్స్‌ను పిల్చినప్పుడు నేను కూడా అక్కడ వున్నాను. పెద్దలు స్పందిస్తారని అనుకుంటున్నాను. మీ దగ్గర తీసుకున్న నిర్ణయం ఏమంటే ఈ ఆర్‌టిపిపికి వాటర్ ఇచ్చిన తరువాతనే బ్రహ్మిణికి గానీ, మిగిలిన ఇండస్ట్రీస్‌కు ఇవ్వాలి అన్నది ముఖ్యమంత్రి గారు చెబితే సరిపోతుంది అనేది. అక్కడ మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి గారు మీ అందరి దగ్గర తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించి వారు ఇక్కడ చెప్పడం కూడా జరిగింది. దానిని ప్రొటెక్ట్ చెయ్యడం బాధ్యత అనేది రెండోది. నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఒక పరిశ్రమకు సంబంధించినటువంటి అధినేత మీద మీకు వ్యతిరేకత వుంటే మాకేమీ అభ్యంతరము లేదు.

( అంతరాయం )

Please let me complete సర్, ఆనాడు విశాఖ పట్టణంలో ఉక్కు కర్మాగారాన్ని తీసుకొని రావడానికి ఎంత మంది బలిదానం అయ్యారు, ఎంత ఇబ్బందులు పడ్డామనేది తెలుసు. ఈ రోజు ఇప్పుడు, ఇక్కడ ఒక పెద్ద పరిశ్రమ అక్కడ వస్తుంటే కొన్ని వేల కోట్లు, కొన్ని వేల ఉద్యోగాలు అక్కడ మన కంటి ముందు జరుగుతూ వున్నప్పుడు దానికి నీళ్లు ఇవ్వాలా, వద్దా? మీ విధానం చెప్పండి. నీళ్లు ఇవ్వద్దంటారా మీరు? పెద్దలు చంద్రబాబు నాయుడు గారూ, నేను రెండు చేతులూ జోడించి మిమ్ములను అడుగుతున్నాను. అయ్యా, మీరు 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా వున్నారు. అక్కడ ఒక్క సాగునీటి పథకం కూడా తీసుకొని రాలేకపోయారు. అయినా మిమ్ములను మేము ఏమీ అనము.

( అంతరాయం )

ఒక్క పరిశ్రమ తీసుకొని రాలేకపోయారు. మిమ్ములను ఏమీ అనం మేము. యన్‌టిఆర్ గారి హయాంలో.......

( అంతరాయం )

MR. SPEAKER : I will give you an opportunity.

శ్రీ యన్ రఘువీరారెడ్డి ః నేను ఏమీ అనడం లేదు. మీకుండే ఇబ్బందులు మీకుంటాయి. సర్, నేను చెబుతున్నాను. ఆ ప్రాంతములో ఒక్క పరిశ్రమ గానీ, ఒక్క సాగు నీటి పథకం గానీ తీసుకొని రాలేదు.

మ.1.10

అదే విధంగా ఎన్‌టి రామారావుగారు హిందూపురం దగ్గర ఇండస్ట్రియల్ ఏరియా తెస్తే వాటికి నీరు కూడా ఇవ్వని పరిస్థితులలో పరిశ్రమలన్నీ మూతవేశారు. రాజశేఖరరెడ్డిగారు ఏమి చేసినా వ్యతిరేకించాలని మీకుంటే మేమేమి చేయలేము. We can't help it.

(Interruptions)

ఈరోజు అక్కడ ఒక పరిశ్రమ వస్తున్నప్పుడు దానికి నీరు ఇవ్వవలసిన బాధ్యత ఖచ్చితంగా ప్రభుత్వానికి ఉంది.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

దయచేసి మిమ్మల్ని వేడుకుంటున్నాను. మీరు చేయలేని పనులు జరుగుతున్నందుకు దయచేసి అడ్డం రావద్దు. పరిశ్రమలు రావడంతో యువకులకు ఉద్యోగాలు వస్తాయి. తద్వారా ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఈరోజు మీరు గుండె మీద చేయి వేసుకొని చెప్పండి. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న మీరు ఒక్కటి చేశారేమో చెప్పమనండి సార్.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఎందుకు సార్, వద్దు సార్. జరుగుతున్న దానిని మీరు వ్యతిరేకించవద్దు. దయచేసి వ్యతిరేకించవద్దు. ముఖ్యమంత్రిగారు ఈ అంశంపై చాలా స్పష్టంగా చెప్పారు. ఆర్‌టిపిపికి నీరు ఇచ్చిన తర్వాతే...........(మైక్ కట్ )

(అంతరాయం)

MR.SPEAKER : Please leave it here.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కె.మధుసూదన్, శ్రీ ఎన్.రఘువీరారెడ్డికి మైక్ ఇవ్వాలని కోరసాగారు)

(అంతరాయం)

Please take your seats.

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ముఖ్యమైన ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఒక మాట చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా దానిపై మాట్లాడుతూ ఆర్‌టిపిపిని ప్రొటెక్ట్ చేస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖమంత్రిగారు లేచి ఇరెలెవంట్ సబ్జెక్ట్ తీసుకుని...

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వారు సైలెంట్‌గా ఉంటే నేను మాట్లాడతాను. నేను మాట్లాడిన తరువాత వారు మాట్లాడవచ్చు. నీటిపారుదల ప్రాజెక్టుల విషయాన్ని తీసుకొచ్చారు. మా నాయకుడిని గానీ, పార్టీని గానీ అబ్యూజ్ చేసే విధంగా మాట్లాడారు. గతంలో ఎన్టీ రామారావుగారు తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించినపుడు అడ్డం పడ్డ పార్టీ వారిది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న కాలంలో ఎస్ఆర్‌బిసిని కర్నూలు జిల్లాకు తీసుకొచ్చి పూర్తి చేసింది. అదే విధంగా రాయలసీమలో ఈనాడు జరిగే ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ ఎన్.టి రామారావుగారి దయవల్ల, తెలుగుదేశం పార్టీ దయవల్ల జరిగినాయి. చేతగానివాళ్లు, గతంలో ప్రాజెక్టులకు అడ్డం పడినవాళ్లు, సెక్రటేరియట్ గేటు దగ్గర అడ్డంపడిన వాళ్లకు ఈరోజు ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు అవన్నీ బడ్జెట్‌లో మాట్లాడండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : రెండోది, ఆర్‌టిపిపికి సంబంధించి, ఈ ఇష్యూకి సంబంధించి ★★ * ఆధారంగా స్థాపిస్తున్న బ్రహ్మణి స్టీల్స్‌కు నీరివ్వవద్దు అని మేము అనడం లేదు. ఆర్‌టిపిపికి కాకుండా బ్రహ్మణి స్టీల్స్‌కు ఇవ్వడాన్నే మేం ప్రశ్నిస్తున్నాం. ప్రాజెక్టులు, పరిశ్రమలు వద్దని, నీరు ఇవ్వవద్దని మేం అనడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్‌టిపిపి అదనంగా 800 మెగావాట్లు ఉత్పత్తి చేసేందుకు అవసరమైన జలాలను మైలవరం జలాశయం నుంచి ఇచ్చి, బ్రహ్మణి స్టీల్స్‌కు గండికోట రిజర్వాయర్‌నుంచి ఇచ్చుకోమనండి. ఇందులో ఒక రిజర్వాయర్ పెట్టి ★★ * ...............

MR.SPEAKER : Nothing will go on record.

(తెలుగుదేశం సభ్యులు షేమ్, షేమ్ అని అనసాగారు)

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : ఆర్‌టిపిపిని ప్రొటెక్ట్ చేయమని ప్రభుత్వానికి చెప్పండి. తరువాత ఆ జీఓను క్రాష్ చేయండి. ఆర్‌టిపిపిని రక్షించిన తరువాత నీరు మిగులు ఉంటే తీసుకోమని చెప్పండి. రాజశేఖరరెడ్డిగారి బంధువులకు సంబంధించి ప్రాజెక్ట్ కాబట్టి..........(మైక్ కట్)

(శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారికి మైక్ ఇవ్వమని తెదేపా సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు గౌరవ స్పీకర్‌ను కోరసాగారు)

---

* Expunged as ordered by the Chair
* Expunged as ordered by the Chair

(అంతరాయం)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ఉన్న విషయాలు మాట్లాడుతుంటే మైక్ ఇవ్వకపోతే ఎలా?

(అంతరాయం)

ఆయన ఏమి మాట్లాడారు?

మిస్టర్ స్పీకర్ : మైక్ ఇస్తే వారు డీవియేట్ అవుతున్నారు. What we can do? The members are deviating. Both of you are deviating from the subject. Chandrasekhar Reddy garu you start your debate.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : ఆయన మాట్లాడితే మైక్ ఇస్తారు. నేను మాట్లాడుతుంటే మైక్ ఇవ్వరా?

MR.SPEAKER : Chandrasekhar Reddy's debate is over........

(Interruptions)

I think we had enough, you are unnecessarily disturbing the House. Talk on the subject.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాల్‌పల్లి): అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర............

(అంతరాయం)

MR.SPEAKER : Please take your seat. మీరు కూడా చెప్పారు కదా. మీరేమి తక్కువ మాట్లాడలేదు. మీరు మాట్లాడారు, వారూ మాట్లాడారు. Please take your seats.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : రెండు నిమిషాలు ఇవ్వండి సార్.

MR.SPEAKER : Narsimhulu garu you are misusing the opportunity I have given you.

(Interruptions)

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచి నిలబడి జీఓ నంబరు 84 రద్దు చేయాలని నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

## 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ(కొనసాగింపు)

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర బడ్జెట్‌పైన మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, రాష్ట్ర ముఖ్యమంత్రి డా.కె.రోశయ్యగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు........

(అంతరాయం)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.102(1413)(కొనసాగింపు)

MR. SPEAKER : You are wasting Public time. మూడు గంటల సేపు అవకాశం ఇచ్చిన తరువాత కూడా ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. I am sorry. This is not expected from the main Opposition Party. విలువైన సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. నేను పదే పదే కోరుతున్నాను.

(అంతరాయం)

You are disturbing the House. This is not the way to run the House. మీకు చాలా అవకాశాలు ఇచ్చాను. మూడు గంటల సమయం చూశాను. This is not correct. You are disturbing the House. మీకు చాలా అవకాశాలు ఇచ్చాను. మీరు సభ నడవడానికి సహకరించడం లేదు. You have failed in your duty అని చెబుతున్నాను. ఎన్నో సమస్యలు చర్చించవలసినవి ఉన్నాయి. బడ్జెట్‌పై చర్చించవలసి ఉంది. అలాగే so many issues of the people.......

(Slogans from the Opposition benches)

Please take your seats. ప్రశ్నోత్తరాల సమయంలో మూడు గంటల సమయం ఇంతకు ముందు ఎపుడూ వృథా కాలేదు. ఈ ప్రశ్నపై ఇప్పటికే చాలా ఎక్కువ సమయం చర్చించాం. This is enough. This is not fair. You are trying to hijack the time of everyone. This is not correct. I appeal to Chandrababu Naidu to co-operate.

(తెలుగుదేశం సభ్యులు జీఓ నంబరు 84 రద్దు చేయాలని నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

This is not the way Ranga Reddy garu.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ఇపుడు ఈ సబ్జెక్ట్ పైన మూడు, నాలుగు గంటల నుంచి చర్చిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు మాట్లాడుతూ, ఏపి జెన్‌కోకు అవసరమైన నీరు ఇచ్చి, మిగులు జలాలు ఉంటేనే ఇతర పరిశ్రమలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అది బాగుంది. అదే విధంగా ఆర్‌టిపిపికి అవసరమైన నీటిని వాడుకొని మిగిలిన జలాలను మాత్రమే వాడుకొనేందుకు ఇస్తే బాగుంటుంది. తరువాత చర్చించుకొని జీఓ ఇవ్వమని చెప్పండి. ఇపుడు అక్కడ ఇండస్ట్రీకి కాంపౌండ్ వాల్ మాత్రమే కడుతున్నారు.

మ.1.20

MR.SPEAKER : Ranga Reddy garu, I requested the Minister to review every thing. ఆయన ఆఫీసర్లతో కూర్చొని రెవ్యూ చేస్తారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, పరిస్థితి ఇట్లా ఉంది కాబట్టి ప్రభుత్వ రంగ సంస్థకి ఇవ్వకుండా ప్రైవేట్ రంగ సంస్థకు ఇస్తున్నారనే అపోహలు, అనుమానాలు అందరికీ వచ్చాయి కాబట్టి దయచేసి దీంట్లో ప్రతిష్టకు పోవద్దు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని సర్ప్లస్ వాటర్ మాత్రమే తీసుకోవాలని ఒక జీఓ ఇస్యూ చేయమని చెప్పండి.

MR.SPEAKER : Let them review. Let them talk to the Officers.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, ముఖ్యమంత్రి గారిని ఒక్క మాట చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : ఏమి చెప్పాలి?

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సర్ప్లస్ వాటర్ మాత్రమే......

మిస్టర్ స్పీకర్ : చెప్పారు గదండీ. మీరు చెప్పిందే చెప్పారు. You are not serious about running the Business. I can't help it.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు "జీఓని వెంటనే రద్దు చేయాలి" అని నినాదాలు చేయసాగారు)

చెప్పిన విషయాన్నే పదే, పదే చెప్పమంటున్నారు. మీరేమి అడుగుతున్నారో నాకు తెలియడం లేదు. రమణారెడ్డి గారూ మాట్లాడండి.

("ముఖ్యమంత్రి గారు మౌనం వీడాలి" అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, నేను నాలుగు రోజుల నుంచి చూస్తున్నాను. చాలా మందిమి కొత్తగా శాసన సభ్యులమైనాము. శాసన సభలో ప్రజా సమస్యల పైన........

(టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్ : ఏంటండీ, సభా సమయాన్ని ఇట్లా వృధా చేస్తున్నారు? What is this? You want your Leader to talk, go and sit down first.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : చర్చించుకుందామంటే ఎవరూ సహకరించక పోగా ఇలాంటి పరిస్థితి ఎదురవడమనేది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు ఆవేదన పడుతున్నారు. కాబట్టి ......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. మీరు చెప్పినప్పుడల్లా అవకాశం ఇవ్వాలా? ఏమిటిది? Please take your seats. All of you sit down, then I will talk to you.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర శాసన సభలో ఎంతో అనుభవం కలిగిన..........

MR.SPEAKER : Ramana Reddy garu, one minute. Leader of the Opposition garu, please talk.

(Interruptions)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మూడ్ ఆఫ్ ది హౌస్ ఏవిధంగా ఉందో మీరు చూశారు. అందుకని ఇప్పుడు ముఖ్యమంత్రి గారు క్లారిఫికేషన్ గానీ లేదా టైమ్ తీసుకొని అయినా స్టేట్‌మెంట్ ఇస్తామంటే మాకేమీ అభ్యంతరం లేదు. ఇక్కడ జరిగింది, బ్రహ్మణి స్టీల్స్‌కు....

MR.SPEAKER : You are not going to subject please. We had enough discussion for last 3 hours. ముఖ్యమంత్రి గారు కూడా క్లారిఫై చేశారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సమస్య పరిష్కారం కోసం మీకు సజెషన్ ఇస్తున్నాను. మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి కూడా సజెషన్ ఇస్తున్నాను. మంత్రి గారు చెప్పింది, మైలవరంకి నీళ్లు లేవు. కాబట్టి ఆర్‌టిపిపి ని తీసుకు వెళ్లి.....మూడు నెలలు నీళ్లు అడిషనల్‌గా రావడం కోసం మార్చిలో నీళ్లు తీసుకు రావడం కోసం ఆయన అక్కడ ఇచ్చామని చెబుతున్నారు. మార్చిలో కాదు, జూలై నుంచి అక్టోబర్ వరకే అక్కడ నీళ్లు తీసుకోమని జీఓ ఇచ్చారు. అంటే మార్చిలో నీళ్లు లేవు కాబట్టి తెమ్మని చెప్పి, జూలై నుంచి అక్టోబర్ వరకు నీళ్లు తీసుకొనే విధంగా ఆర్‌టిపిపికి జీఓ ఇస్యూ చేశారు.

MR.SPEAKER : Chandrababu Naidu garu, we have gone through everything.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నీళ్లు లేవని బ్రహ్మణికి మైలవరం నుంచి నీళ్లు ఇచ్చారని ఇంకొక పక్క మాట్లాడుతున్నారు. నీళ్లు లేకపోతే ఫ్యాక్టరీ ఎట్లా పెడతారు? నీళ్లు లేవు కాబట్టి

ఫ్యాక్టరీకి ఇచ్చారు. అక్కడ నీళ్లున్నాయని ఇక్కడకు తెమ్మన్నారు. మార్చిలో నీళ్లకు షార్టేజీ ఉంది. జూలై, అక్టోబర్‌లో నీళ్లు తీసుకోమన్నారు. ఎన్ని contradictions ఉన్నాయో మీరు చూసారు. నేను ఒకటే అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ మెమోని, జీఓని, ఈరోజు జరిగింది మొత్తం సమీక్ష చేసి మాకు స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. అదన్నా కమిట్ కమ్మనండి. ముఖ్యమంత్రి గారు చెబితే మాకేమీ అభ్యంతరం లేదు. మీరు రెవ్యూ చేయండి. స్పీకర్ గారు కూడా చెప్పారు, సమీక్ష చేయమని. ముఖ్యమంత్రి గారి లెవల్లో సమీక్ష చేయమనండి. ఆ మంత్రి మీద నమ్మకం లేదు. ఆయన సభను మిస్‌లీడ్ చేస్తున్నారు, ప్రజలను కూడా మిస్‌లీడ్ చేస్తున్నారు.

MR.SPEAKER : That's not correct.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ఒకటి ఆలోచించాలి. నేను ఇందాక జరిగిన చర్చలో ఒక గంట సేపు బయటకు వెళ్లి వచ్చిన తరువాత తెలుసుకొని మీకు పలు విధాలైన ఆలోచనలున్నాయనే భావన కలిగే, ambiguity లేకుండా స్పష్టంగా ఉండటం కోసం దానికి ప్రయారిటీ ఇస్తాము, దాని తరువాతే నీళ్లకు ఇవ్వడం జరుగుతుందని చెప్పాను. అంతకు మించి మరలా కావాలంటున్నారు. నేనేమంటున్నానంటే, (చంద్రబాబు నాయుడు గారినుద్దేశించి) మీరు కూడా మంత్రిగా చేశారు, ముఖ్యమంత్రిగా చేశారు. ఒక శాఖను చూస్తున్న మంత్రిని ఆయన మీద నాకు నమ్మకం లేదు, ముఖ్యమంత్రి గారే చెప్పాలని మీరనడం ధర్మం కాదు. ఆలోచించండి. ఎందుకంటే ఇది సమిష్టి బాధ్యత. లక్ష్మయ్య గారిది గానీ, మరొకరిది గానీ వ్యక్తిగతమైన బాధ్యత కాదు. గవర్నమెంటులో he looks after a particular Department. వారు జవాబు చెప్పారు. బాబు గారూ నేనొకటి చెబుతున్నాను. Across the table ఇక్కడ అరుచుకోవడం వలన సమస్యలు పరిష్కారం అవుతాయనే భావన పోవాలి. ఎందుకంటే మీరు మాట్లాడుతున్నా పది మంది లేస్తారు. నేను మాట్లాడుతున్నా పది మంది లేస్తున్నారు. ఎక్కడకు పోతున్నామో నాకర్థం కావడం లేదు. దయచేసి ఆలోచించండి. ఓవరాల్‌గా ముఖ్యమంత్రిగా నాకు, మీకు అందరికీ కూడా సభ ఇలా నడవటం ఏ మాత్రం గౌరవప్రదం కాదు. సమస్యలేమన్నా ఉంటే చర్చించుకోవచ్చు. సమస్యలుంటే పరిష్కరించుకోవాలి. ప్రజాస్వామ్యంలో కూర్చొని మాట్లాడుకోవాలి. నేను దానికి విముఖం కాదు.

సార్, కొన్ని ఇక్కడ చర్చలోనే తేలని విషయాలుంటాయి. తాము చెప్పినా, లేదూ మీ దగ్గర నుంచి సూచన వచ్చినా ఈ ప్రశ్న, జవాబుల్లో తేలడం లేదు, We will have another discussion, అరగంటో, రెండు గంటలో సమయం పెట్టుకొని చర్చిద్దామన్నా పరవాలేదు. కానీ అట్లా కాకుండా మేము చెప్పినట్లే చేయాలంటే కష్టం. రెండవది, across the table ఇక్కడే మీరొకటి అడగటం, ఆయనొకటి చెప్పడం, ఇంకొకాయన ఒకటి అనడం, ఇక్కడే సమస్య పరిష్కారం కాదు. దయచేసి సంయమనంతో వ్యవహరించాలి. సభను గౌరవప్రదంగా నడుపుకుందాం. మేము చెప్పిన మాటే కాకుండా ఇంకా ఫర్దర్‌గా క్లారిఫికేషన్ కావాలంటే సంబంధితమైన శాఖా మంత్రి అర్థం చేసుకున్న వ్యక్తి కాబట్టి ఆయన జవాబు చెబుతారు. Let us end this at this stage.

మిస్టర్ స్పీకర్ : గండ్ర వెంకట రమణారెడ్డి గారూ, మాట్లాడండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

## 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ(కొనసాగింపు)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించడంలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు వారికుండే అపారమైన అనుభవాన్ని ఆర్థిక మంత్రిగా ప్రపంచంలోనే ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రజెంట్ చేసిన వ్యక్తిగా నేటి మన ముఖ్యమంత్రిగా తీసుకు వచ్చిన బడ్జెట్ తప్పకుండా ఆంధ్ర రాష్ట్రం యొక్క భవిష్యత్తు దశ, దిశలో ఒక నిర్దుష్టమైన బడ్జెట్‌గా మనం చెప్పుకోవచ్చు.

(అంతరాయం కొనసాగించారు)

MR.SPEAKER : This is not the way to run the Business of the House.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకున్నారు)

Go back, Go back. What is this nonsense? Go back. You are not serious about running the business . You have no right to be here. I am sincerely telling to the Leader of the Opposition, as an Opposition Party you have failed to run the business of the House.

The House is adjourned to meet again at 9-00 a.m. to-morrow.

(At 1.29 p.m. the House was adjourned to meet again at 9-00 a.m. on 4th March, 2010. )